## చిన్నారులతో గవర్నర్ హోలీ సంబరాలు



2


కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 15 మార్చి 2025

సంపుటి: 14, సంచిక: 342 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam





## గ్రూప్-3 ఫలితాలు విడుదల

2

జనరల్ ర్యాంకుల జాబితా విడుదల



# వైసీపీ నేతలతో... చెట్టాపట్టాలు వద్దు

## ప్రతిపక్షంలో ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడు అంతే హుందాగా వ్యవహరించాలి

- నామినేటెడ్ పదువుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి
- పేర్లను సిఫారసు చేయకుండా నేతలు ఆలస్యం చేస్తున్నారు
- సంక్షేమ పథకాల్లో రాజకీయాలకు చోటు లేదు
- పిఎం సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలి
- పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి మార్చి14 (నిఘా న్యూస్) ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని పార్టీ నేతలకు స్పష్టం చేసిన చంద్రబాబ నాయుడు మరోమారు స్పష్టం చేశారు. నేను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆయన. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరి చేరనివ్వొద్దని

..మిగతా 2లో

# 11 ఏండ్ల పోరాటం.. స్థానాలకు పరిమితం చేశాం

మనం నిలబడ్డం.. టీడీపీని నిలబెట్టాం

- అసెంబ్లీ గేటును తాకనీయమన్నారు...
- వందశాతం స్ట్రయిక్ రేటుతో సాధించి చూపాం
- ఎన్నికల్లో ఓడినా అడుగు ముందే వేసి చూపాం
- జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగం



పిఠాపురం, మార్చి14 (నిఘా న్యూస్) జనసేన 11 ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్ని..ఎన్నో కష్టష్టాలను ఓర్చుకుని..వేధింపులను తట్టుకుని...అరాచక పార్టీని అధికారం నుంచి దింపడమే కాదు...11 సీట్లకే పరిమితం చేశామని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వమని చెప్పిన వారిని అధికారానికి దూరం చేశామని అన్నారు. ఎన్నికల్లో ఓడినా అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం శివారులోని చిత్రాడలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో ఆయన ప్రసంగించారు. 'మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా

..మిగతా 2లో



## తిరుమలలో తెలంగాణ సిఫారసులకు అవమానం

- తెలంగాణ ప్రజా ప్రతినిధులను టీటీడీ
- సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం
- టీటీడీతో ఇక తాడోపేడో తేల్చుకుంటాం
- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు హెచ్చరిక

తిరుమల మార్చి 14(నిఘా న్యూస్) తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమే నని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం విరీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని

..మిగతా 2లో

## జనసేనను అభినందించిన తండ్రి, కొడుకులు



అమరావతి మార్చి14 (నిఘా న్యూస్) జన'సేవా' నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా కొనసాగుతోన్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెదేపా అధినేత, ముఖ్య మంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్, పార్టీ ముఖ్య నాయకులకు, జనసైనికులకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి ఉన్న ఫొటోను

..మిగతా 2లో

# మాటలతో కోటలుగడుతున్న రేవంత్

- ఢిల్లీ చుట్టూ ఎన్ని ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు
- రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ విమర్శలు




హైదరాబాద్ మార్చి 14(నిఘా న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకు రాలేక పోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని

..మిగతా 2లో



2

## అమరావతి పునర్నిర్మాణ పనులకు మోడీ రాక?

పునర్నిర్మాణ పనులను ప్రారంభించాలని ప్రధానిని ఆహ్వానించిన చంద్రబాబు



2

## స్పీకర్‌ని నిందించి... నిరసనలు చేస్తున్న బీఆర్ఎస్

- జగదీశ్వర్ రెడ్డి ముమ్మాటికీ శిక్షార్హుడే
- చట్ట సభలను గౌరవించని బీఆర్ఎస్
- బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనల జోరు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా



2

## పోలీసుల విచారణకు హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి

మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినోపై కేసు నమోదు



హైదరాబాద్ మార్చి 14 (నిఘా న్యూస్) ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే

..మిగతా 2లో

# వైసీపీ నేతలతో... చెట్టాపట్టాలు వద్దు

మొదటి పేజీ తరువాయి...

సూచించారు. మరోవైపు, నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని వీల్కెనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదువుల కోసం అందించాలి. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తాం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయన్న ఆయన. జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని స్పష్టం చేశారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సవిరీక్షలు నిర్వహించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలి. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు. జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని ఆదేశించారు. నామినేటెడ్ పదువుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి. అన్నింటినీ నిశితంగా



పరిశీలిస్తున్నాం. పదువులు తీసుకున్నట్లు కాదు ఎన్నికల్లో ప్రభావం చూపించాలని సూచించారు. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు, రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామన్న ఆయన. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలన్నారు.. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో విరీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని సూచించారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సవిరీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు.



## చిన్నారులతో గవర్నర్ హోలీ సంబరాలు

హైదరాబాద్ మార్చి 14 (నిఘా న్యూస్) తెలంగాణ గవర్నర్ నివాసమైన రాజ్‌భవన్‌లో ఘనంగా హోలీ వేడుకలు జరిగాయి. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చిన్నారులతో కలిసి రంగుల పండుగలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలకు రంగులను పూస్తూ, వారితో కలిసి హోలీ ఆడుతూ చిన్నపిల్లాడిలా ఆయన మారిపోయారు.

## గ్రూప్-3 ఫలితాలు విడుదల

### జనరల్ ర్యాంకుల జాబితా విడుదల

హైదరాబాద్ మార్చి 14 (నిఘా న్యూస్) తెలంగాణ గ్రూప్-3 ఫలితాలను శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా జనరల్ ర్యాంకింగ్స్‌ను సైతం విడుదల చేసింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో ఫలితాలను చైర్మన్ బుర్రా వెంకటేశం శుక్రవారం విడుదల చేశారు. గ్రూప్-3లో పురుషుల్లో టాప్ ర్యాంకర్‌కు 339.24 మార్కులు వచ్చాయని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్-3 మహిళా టాప్ ర్యాంకర్‌కు 325.15 మార్కులు వచ్చినట్లు తెలిపింది. మొదటి 36 ర్యాంకుల్లో ఒకే ఒక మహిళా అభ్యర్థి ఉన్నట్లు చెప్పింది. మొదటి 50 ర్యాంకుల్లో నలుగురు మాత్రమే మహిళా అభ్యర్థులు ఉన్నారు. గ్రూప్-3 అభ్యర్థుల లాగిన్ ఐడీలతో లాగినై.. ఓఎంఆర్‌షీట్లు షీట్లు చూసుకోవచ్చని చెప్పింది. 2,49,557 మంది అభ్యర్థుల జనరల్ ర్యాంక్స్‌ని రిలీజ్ చేసింది. రాష్ట్రంలో మొత్తం 1,365 గ్రూప్-3 సర్వీసుల పోస్టుల భర్తీకి గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ -3 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలకు 5,36,400 మంది దరఖాస్తు చేయగా, 2,69,483 (50.24శాతం) మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరవగా.. దాదాపు 49.76శాతం అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్- 1, గ్రూప్ -2 ఫలితాలను టీజీపీఎస్సీ తాజాగా గ్రూప్-3 ఫలితాలను విడుదల చేసింది. అలాగే, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను మార్చి 17న, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల తుది ఫలితాలను మార్చి 19న ప్రకటించనున్నారు.

## మాటలతో కోటలుగడుతున్న రేవంత్

మొదటి పేజీ తరువాయి...

సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సవిరీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీ కి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, విరీ సంబంధం విరీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో విరీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామ గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయట పడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్దిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాత గజెలు మోగించినట్లు హావిరీలు అమలు చేయక, గాలి మాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

## స్పీకర్‌ని నిందించి... నిరసనలు చేస్తున్న బిఆర్ఎస్

### జగదీశ్వర్ రెడ్డి ముమ్మాటికీ శిక్షార్హుడే
### చట్ట సభలను గౌరవించని బిఆర్ఎస్
### బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం



హైదరాబాద్ మార్చి 14 (నిఘా న్యూస్) చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ విరీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు. స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా సభ విరీది కాదు అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి ముమ్మాటికి శిక్షార్హుడని అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. అడ్డంగా సభా వేదికగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ విరీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనల జోరు

హైదరాబాద్ మార్చి 14(నిఘా న్యూస్): బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుగారు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో "దిష్టిబొమ్మ దగ్ధం" కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియజేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుంది. ఆరు గారెంటీలను అమలుపరిచే దమ్ము, ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ హామీలను అమలు పరిచామని అబద్ధాలు చెప్పడం పేరు గొప్ప... ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని, ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. అనంతరం ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జగద్గిరి గుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, డాక్టర్ హుస్సేన్, కమలాకర్, నరేందర్ రెడ్డి, ఎండి గౌస్, మక్సూద్ అలీ, సమ్మయ్య నేత, చిన్నా చౌదరి, బాబీ చౌదరీ, నదీమ్ రాయ్, ఇబ్రహీంఖాన్, గుబ్బల లక్ష్మీనారాయణ, మూసాఖాన్, మసూద్, కార్తీక్ గౌడ్, సాజిద్, మహమ్మద్ యూసుఫ్, మెట్ల శ్రీను, శ్రీశైలం, ఏసు, నవాబ్, అల్లావుద్దీన్, జునైద్, బండ మహేందర్, కొండా శ్రీనివాస్, ఇస్మాయిల్, ఆసిఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనను అభినందించిన తండ్రి, కొడుకులు

మొదటి పేజీ తరువాయి...

చంద్రబాబు షేర్ చేశారు. 'జనసేన 12వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ అన్నకు అభినందనలు. జనసేన నాయకులు, కార్యకర్తలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఏపీ ఆర్థిక, సామాజిక వృద్ధికి జనసేన నిబద్ధత ప్రశంసనీయం. రాష్ట్ర పురోగతి, శ్రేయస్సులో జనసేనపాత్ర అందరికీ ఉజ్వల భవిష్యత్తును ప్రేరేపిస్తుందని ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలోని చిత్రాడలో ఏర్పాటు చేసిన జనసేన ఆవిర్భావ సభకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి జనసైనికులు తరలి వచ్చారు. దీంతో పిఠాపురం పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి.

## తిరుమలలో తెలంగాణ సిఫారసులకు అవమానం

మొదటి పేజీ తరువాయి...

పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూప కూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## 11 ఏండ్ల పోరాటం.. 11 స్థానాలకు పరిమితం చేశాం

మొదటి పేజీ తరువాయి...

100 శాతం స్ట్రయిక్ రేట్ సాధించాం అంటే అది జనసేన పవర్ అని అన్నారు. భయం లేదు కాబట్టే ఇంత దూరం వచ్చా. గుండె ధైర్యమే కవచం' అని పవన్ వివరించారు. 'జనసేన జన్మస్థలం తెలంగాణ.. కర్మస్థానం ఆంధ్రప్రదేశ్. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వంతో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించడమే గాకుండా దేశం కోసం నిలబడతామని ప్రకటించారు. . కరెంట్ షాక్ కొట్టి చావుబతుకుల్లో ఉంటే కొండగట్టు అంజన్న ప్రాణం పోశాడు. దాశరథి సాహిత్యం చదివి ప్రభావితం అయ్యా. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తాం.. అనే మాటలు నిజం చేశాం. బహుభాషలే భారతదేశానికి మంచిదని ప్రకటించారు. మిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలి. జనసేన సభకు వచ్చి సినిమాల గురించి మాట్లాడవద్దు. ఎందుకంటే.. ఇక్కడున్న జనసైనికులంతా ప్రాణాలకు తెగించి వచ్చారు. 450 మంది జనసైనికులు సినిమాలను కాదు.. సిద్ధాంతాలను నమ్మి చనిపోయారు. వారి గౌరవం కోసం ఇక్కడ సినిమాల గురించి మాట్లాడవద్దని చెబుతున్నని అభిమానులను సుతిమెత్తగా వారించారు. అనేక ఇబ్బందులు పడి 11 ఏళ్లు పార్టీని నడిపా. మన పార్టీకి 11వ సంవత్సరం.. వాళ్లను 11 సీట్లకు పరిమితం చేశాం. నేను రాజకీయాల్లోకి వచ్చేందుకు సినిమా ఉపకరణం మాత్రమే. ఖుషీ సినిమా చూసి గద్దరన్న నన్ను ప్రోత్సహించారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు నన్ను ఎంతో ప్రభావితం చేశారు. సగటు మధ్యతరగతి మనిషిగా బతకడమే నా కోరిక. చంటి సినిమాలో మీనాను పెంచినట్టు నన్ను పెంచారు. అలాంటి నేను సినిమాలు చేస్తానని, రాజకీయాల్లోకి వస్తానని ఎవరూ ఊహించి ఉండరు. నేను డిగ్రీ పూర్తి చేసి ఎస్ఐను కావాలని మా నాన్న అనే వారు. బయటకు వెళ్తే ఏమవుతానో అని మా ఇంట్లో నిత్యం భయపడేవారని పవన్ అన్నారు. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించిందంటే.. అందుకు ఏడు సిద్ధాంతాలే కారణం. ఎంతో ఆలోచించి ఏడు సిద్ధాంతాలు పెట్టాం. సినిమాల్లోనూ దేశ భక్తి ఉండాలని తపించేవాడిని. సమాజంపై అవగాహన లేకుండానే పార్టీ పెట్టేస్తామా? పార్టీ పెట్టాలంటే నాన్న ముఖ్యమంత్రి, మామయ్య కేంద్ర మంత్రి అయ్యుండాలా? బాబాయిని చంపించి ఉండాలి అని ఎక్కడా రాసిలేదు కదా? దశాబ్దం పాటు పార్టీని నడిపానంటే.. వ్యక్తిగత జీవితం నుంచి ఆరోగ్యం వరకు ఎంతో కోల్పోయా. అయినా.. ఈ జయకేతనం సంతృప్తి నిచ్చింది. సమాజంలో మార్పు కోసం వచ్చా.. ఓట్ల కోసం కాదు. భిన్నమైన వ్యక్తుల్లో ఏకత్వం చూడగలగడమే నా ఐడియాలజీ అని భావోద్వేగంతో అన్నారు. వ్యక్తిగా ఎదగాలి, అధికారమే ముఖ్యం.. దాని కోసం గూండాలను వాడుకుంటాం.. హత్యలు చేయిస్తాం. రూ.వేల కోట్లు దోచేస్తాం. కులాల మధ్య చిచ్చు పెడతాం.. కోడికత్తిని వాడుకుంటాం. తద్వారా లాభపడతామన్నది ఇంకో పద్ధతి. నేను అలాంటివి ఎంచుకోలేదు. సైద్ధాంతిక విధానాన్నే ఎంచుకున్నా. ఎంత పోరాటం చేస్తే ఇక్కడికి వచ్చాం.. అర్థం చేసుకోవాలి. బలమైన దేశం కావాలంటే.. బలమైన ప్రజలు ఉండాలి. దేశం కోసం బలంగా నిలబడే యువత ఉంటేనే దేశం మారుతుంది. భవిష్యత్తును నిర్మించే యువ నాయకత్వం రావాలి. భవిష్యత్తుకు దిశా నిర్దేశర చేయాల్సిన సమయం. సనాతన ధర్మం నా రక్తంలోనే ఉంది.. నిరూపించుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అలాగే దేశం కోసం నిలబడే యువత రావాలి అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కనీసం వందమందిని ఎంపిక చేసి దేశం కోసం తయారు చేస్తామని అన్నారు. ఇక పవన్ కళ్యాణ్ ప్రసంగం ఆద్యంతం ఉద్వేగంగా, ఉత్తేజపూరితంగా, దేశం కోసం తానో సైనికుడిని అన్న తీరుగా సాగింది. ఓ రకంగా చెప్పాలంటే జనసేన జయకేతనం సభలో పవన్ కల్యాణ్ గర్జించారు. నిర్భంధాలను చిత్తు చేసి.. అధికార పీఠం ఎక్కిన తీరును ప్రస్తావించారు. అన్యాయాన్ని, అక్రమాలపై తన పోరాటం ఎప్పటికీ ఆగదని ఉద్ఘాటించారు. పవన్ తన ప్రసంగం ప్రారంభిస్తూ.. ఎంతో స్ఫూర్తిదాయకమైన పాటను ప్రస్తావించారు. అచ్చమిల్లె.. అచ్చమిల్లై అంటూ సాగే పాటను పాడారు. భయం లేదు.. భయం లేదు.. అంటూ తన ధైర్యానికి కారణాన్ని పేర్కొన్నారు జనసేనాని. ఇల్లేమో దూరం.. చేతిలో దీపం లేదు.. గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని కనుకే.. అన్నీ ఒక్కడినే అయి.. 2014 లో జనసేన పార్టీ స్థాపించాను. భావ తీవ్రత ఉంది కాబట్టే 2018 లో పోరాట యాత్ర చేశాం. ఓటమి భయం లేదు కాబట్టే 2019 లో పోటీ చేశాం. ఓడినా అడుగు ముందుకే వేశాను. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకోవడమే కాకుండా.. నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం అన్నారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమంగా జైలులో బంధించారు. వారి పార్టీ సీనియర్ నాయకులను రోడ్డు మీద రావాలంటే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడిపై చేయని కుట్ర లేదు, తిట్టని తిట్టు లేదు, వేయని నిందలు లేవు. ఈ ఎన్నికలో అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి తొడలు గొట్టినవారికి బుద్ధి వచ్చేలా ఆ గేట్లను బద్దలు కొట్టాం. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్‌లో ఇద్దరు ఎంపీలతో అడుగు పెట్టాం. దేశమంతా తల తిప్పి తిరిగి చూసేలా ఘన విజయం సాధించాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈరోజు జయకేతనం ఎగురవేస్తున్నాం. అలాగే తెలంగాణపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన జన్మ స్థలం తెలంగాణ అయ్యింది.. కర్మ స్థలం ఆంధ్రప్రదేశ్ అయ్యింది. కృష్ణమాచార్య మాటలు.. మాకే కాదు.. మన ప్రజలకు ఊతమిచ్చాయి. నా గుండె లోతుల్లో నుంచి మీ అందరికీ ధన్యవాదాలు. మూగబోయిన కోటి మంది తమ్ముళ్ల గళాన్ని వినిపించిన నా తెలంగాణా కోటి రతనాల వీణ. అలాంటి కోటి ధివిటీల కాంతి జ్యోతి తెలంగాణా. ఆనాడు కరెంటు షాక్ తగిలి ప్రాణాపాయ స్థితిలో ఉన్న నాకు చనిపోబోయిన నాకు కొండగట్టు ఆంజనేయుడి ఆశీస్సులు.. నన్ను ప్రేమించే ప్రజల దీవెన నాకు ఊపిరి ఇచ్చింది. అలాంటి తెలంగాణ బిడ్డలందరికీ నా హృదయపూర్వక వందనాలు. బండెనక గట్టి.. పదహారు బండ్లు కట్టి.. అంటూ కాళ్లకు గజ్జె కట్టి.. చేతికి కర్ర పెట్టి.. ఆటని, పాటని ఆయుధంగా మలిచిన వాడు.. యువతలో స్ఫూర్తిని నింపినవాడు. నేను కనిపిస్తే ఎలా ఉన్నావు తమ్ముడు అని ఆప్యాయంగా పలకరించే.. మన దగ్గర లేని నా గద్దరన్న. మా ఆడపడుచులు, వీర మహిళల స్ఫూర్తి, పోరాటాన్ని నేను మరువను. మీరంతా రాణి రుద్రమలు.. జనసేన వీరమహిళలు.. అందరి క్షేమం కాంక్షించే సూర్య కిరణాల లేలేత కిరణాలు. తేడా వస్తే కాల్చి ఖతం చేసే లేజర్ భీమ్‌లు.. మా జనసేన వీర మహిళలు అంటూ తన ప్రసంగంలో పార్టీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపారు పవన్ కల్యాణ్. తన ప్రసంగం సందర్భంగా పవన్ కల్యాన్ భారత్ మాతాకీ జై అని నినదించారు. నేడు హోలీ పండుగ.. మైత్రిని పంచే పండుగ. చెడు పోయింది.. మంచి వచ్చింది అని ఉత్సవం చేసే పండుగ. మన జయకేతనం ఎగుర వేసిన రోజు.. హోలీ రావడం యాధృచ్చికం కాదు.. భగవంతుని నిర్ణయం. తమిళనాడు షణ్ముఖ్ యాత్రకు వెళితే.. నాపై ఎంతో ప్రేమ చూపించారు. తమిళనాడు ప్రజలందరికీ మనస్ఫూర్తిగా నా నమస్కారాలు. మహారాష్ట్ర వెళితే.. సినిమా పరంగా కాకుండా రాజకీయ పరంగా కూడా నాపై అబిమానం చూపారు. ఎన్డీయే కూటమి కోసం అక్కడ ప్రచారం చేయగా.. 95శాతం విజయం సాధించాం. కర్నాటకలో కూడా నా మీద ప్రేమ చూపించేవాళ్లు ఎంతో మంది ఉన్నారు. బహుభాషా ప్రావీణ్యం ఎంతో మంచిది అన్న పవన్.. భారత్ మాతాకీ జై అని నినదించారు.



## అమరావతి పునర్నిర్మాణ పనులకు మోడీ రాక?

అమరావతి మార్చి14(నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, గతంలో నిలిచిపోయిన రాజధాని అమరావతి పునఃనిర్మాణంపై దృష్టి పెట్టింది. ఇప్పటికే అన్ని అడ్డంకులను అధిగమించి. రాజధాని పనుల ప్రారంభానికి సిద్ధం అవుతోంది. ఈ నేపథ్యంలో అమరావతి పునఃనిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీని ప్రభుత్వం ఆహ్వానించింది. ఇటీవల ఢిల్లీ టూర్ లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించారు. ఇప్పుడు రాష్ట్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం ఉండడంతో ప్రధాని నరేంద్ర మోడీ చేత మళ్లీ రాజధాని ప్రారంభోత్సవం చేయిచాలనే ఆలోచనలో సీఎం చంద్రబాబు ఉన్నారు.దీని కోసం వచ్చే నెలలో రెండు తేదీలను పరిశీలిస్తున్న ఏపీ ప్రభుత్వం. అయితే, ప్రధాని మోడీ ఇచ్చే అపాయింట్‌మెంట్ ప్రకారం అందులో ఏదో ఒక డేట్ ఫిక్స్ అవుతుందంటున్నాయి ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా వచ్చే నెల మూడో వారంలో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందంటున్న ప్రభుత్వ వర్గాలు. రాజధాని అమరావతి ప్రాంతంలో నవ నగరాల నిర్మాణంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. స్పోర్ట్స్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీల్లో ఏదో ఒకటి ప్రధాని నరేంద్ర మోడీచే శంకుస్థాపన చేయించాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉన్నట్టుగా తెలుస్తోంది. కాగా, రాజధాని అమరావతిలో మొత్తం రూ. 64,721 కోట్లతో 73 పనులను అంచనా వేసింది ఏపీ ప్రభుత్వం, ఆ 73 పనుల్లో 63 పనులకు టెండర్లు పూర్తి చేశామని ఇప్పటికే మంత్రి నారాయణ వెల్లడిరచారు.వాటి విలువ రూ. 39,678 కోట్లని తెలిపిన విషయం విదితమే. అమరావతి నిర్మాణాలపై అసెంబ్లీలో సమాధానం ఇచ్చిన ఆయన, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌ల భవనాల నిర్మాణాలు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని, సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపి సంస్థలకు లేఖలు ఇస్తామని పేర్కొన్నారు. మొత్తంగా అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్, ఏడీబీ రూ. 13,400 కోట్లు ఇవ్వడానికి అనుమతి ఇచ్చాయని, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రూ. 5 వేల కోట్లు, హడ్కో నుంచి రూ. 11 వేల కోట్లు అనుమతివచ్చిందని తెలిపారు. ఇక, కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ కింద రూ. 1560 కోట్లు ఇస్తుందని కూడా మంత్రి నారాయణ వెల్లడిరచిన విషయం విదితమే.

## పోలీసుల విచారణకు హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి

మొదటి పేజీ తరువాయి...

రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కాగా సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా, మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు. అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయవాదితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడిరచారు పోచంపల్లి శ్రీనివాస్. ఇదిలా ఉండగా, రెండో సారి కూడా పోచంపల్లికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొనడంతో శుక్రవారం పోలీసుల ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విచారణకు హాజరయ్యారు.

# అలరించిన కూచిపూడి నృత్యాలు



కూచిపూడి, మార్చ్ 14 (నిఘా న్యూస్): కూచిపూడి నాట్య శిల్పారామం, శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో పలు నూర్చే కార్యక్రమాలను ఇందులో భాగంగా శ్రీ బాలా త్రిపుర సుందరి సంబంధ రామలింగేశ్వర స్వామి 262వ వార్షిక కళ్యాణ మహోత్సవ అనుబంధ సాంస్కృతిక కార్యక్రమాలలో మూడవరోజు కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డుగ్రహితపసుమర్తి రత్తయ్య శర్మ శిష్యుడు నాట్యాచార్య మాదుకోమలబాబు శిష్యులు ప్రదర్శించిన అంశాలు పూర్వ సాంప్రదాయంలో కొనసాగి ఆహూతులను అల్లరింపజేశాయి. కోమల సమన్విత కూచిపూడినృత్యాలయ (హైదరాబాద్) విద్యార్థులైన గుండారపుకౌశిక, మంతెన శృతి ప్రియాంక, ఎలకంటి చైత్ర, గుడిపాటిదిషిత, కాళ్ళ యాక్షిక, సుధ లతోపాటు కోమల బాబు కలిసి ప్రదర్శించిన వినాయక స్తుతి తాండవ నృత్యకరి (మోహన-ఆది), రామ శబ్దం (మోహన- ఆది), జతికట్టు (ఆది-మోహన,భైరవి) రామాయణ శబ్దం (రాగమాలిక -ఆది,) పూజా నృత్యమైన బ్రహ్మాంజలి (రాగమాలిక-ఆది), కృష్ణ శబ్దం (ఆది -మోహన)లను తమ పరిధుల మేరకునర్తించి ప్రేక్షకులనుఆనంద పరవశలను చేశాయి. ఈ అంశాలకు నాట్య గురువు పసుమర్తి రత్తయ శర్మ నట్వాంగం నిర్వహించగా ముట్నూరి పావని, మృదంగంపై పసుమర్తి హరినాథ శాస్త్రి వయోలిన్ పై పాణ్యం దక్షిణామూర్తి సహకరించారు. ఈ సందర్భంగా కళాకారులను నిర్వాహకులైన డాక్టర్ వేదాంతం రాధేశ్యాం,దేవాలయ పాలక మండలి సభ్యులు సత్కరించారు.

## హెూలీ వేడుకల్లో ఎమ్మెల్యే కోరం దంపతులు



ఇల్లందు, మార్చి 14 (నిఘా న్యూస్): కుల మతాల కతీతంగా ఆనందాన్ని ఐక్యతను పెంచే హెూలీ పండుగ ప్రతి సంవత్సరం పాల్గొన మాసంలో పౌర్ణమి రోజున వచ్చే హెూలీ పండుగను, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని. ఆనందాన్ని పంచుకుంటూ రంగులతో తడిసే హెూలీ వేడుకను. టేకులపల్లి మండలం ఎమ్మెల్యే నివాసంలో హెూలీ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య- లక్ష్మి దంపతులకు హెూలీ శుభాకాంక్షలు తెలిపిన ఇల్లందు పుర ప్రముఖులు, ఈ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పి చంద్రభాను, సిఐ బత్తుల సత్యనారాయణ, సురేష్, ఎస్సై సురేష్,రితీష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూర్య, బోళ్ల సూర్యం, హరి హరి క్షేత్రం చైర్మన్ గందే సదానందం, చిల్లా శ్రీనివాస్, బొల్లి రాజు, శివరాత్రి ఎల్లయ్య, వెంకన్న, మహిళా నాయకురాలు కల్తి పద్మ, పాయం స్వాతి, నీలపు రమేష్, ఆలేటి చిన్ని, మాలోత్ రాజేష్, సోనీ, శేఖర్, చింటూ, వెంకటేష్,చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ లో హెూలీ వేడుకలు



అంబర్ పేట, మార్చ్ 14 (నిఘా న్యూస్): తిలక్ నగర్ ఇందిరానగర్ లో హెూలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బింగి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో బస్తీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంతకుముందు ఇందిరా నగర్ బస్తీలో కామదహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సతీష్ ముదిరాజ్, శేఖర్ యాదవ్, మూర్తి, జహంగీర్ సూర్య వంశీ, అశ్విని ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ బి కాలనీలో ఘనంగా ఇఫ్తార్ విందు



మౌలాలి, మార్చి 14 (నిఘా న్యూస్): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ డైమండ్ హిల్స్ కాలనీ లో ని 786 ఫంక్షన్ హాల్ లో ఇక్బాల్ ఇచ్చిన ఈఫ్తార్ విందులో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సయిద్ ఇక్బాల్ ,అజీజ్ ,విట్టల్ నాయక్ ,ఎండీ. పర్వేజ్, ఎండీ.అష్రాఫ్ ,ఖాజా ముఖశార్ అలీ ,అబ్దుల్ హమీద్ ,ఎండీ అమీన్ ఉద్దీన్ ,ఎండీ. హాబీద్ ఉద్దీన్ ,అమినోస్ భాయ్ ,అస్వాక్ భాయ్,పర్వేజ్ భాయ్,అంజయ్య శ్రీనివాస్ ముదిరాజ్ గజెమిని ,అలీం మసూద్ జాఫర్ ,కరీం మహేందర్ నవీన్ నరేందర్ రాజేష్ మల్లికార్జున్ ,సురేష్ ,శ్రీకాంత్ రెడ్డి ,లింగం ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరంగనాథ స్వామి కళ్యాణం



కోరుకొండ, మార్చి 14 (నిఘా న్యూస్): కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహెూత్సవాలలో భాగంగా గురువారం రాత్రి శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో సాంప్రదాయబద్ధంగా శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్ పి రంగరాజభట్టర్, ఆధ్వర్యంలో వేద పండితులు పాణింగిపల్లి పవన్ కుమార్ ఆచార్యులు, అర్చక స్వాముల మంత్రోచ్ఛరణతో స్వామి కళ్యాణం అత్యంత ఘనంగా జరిగింది. ఎస్ టి పి వెంకట రమణాచార్యులు దంపతులు పీఠలపై కూర్చుని కళ్యాణం నిర్వహించారు. అదేవిధంగా రాత్రి గజహనంపై స్వామివారి గ్రామోత్సవం జరిగింది. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## పర్యావరణ పాత్రికేయ మిత్ర అవార్డుల కోసం ఆహ్వానం

### ఉగాదిని పురస్కరించుకొని పోటీలు



హైదరాబాద్, మార్చ్ 14 (నిఘా న్యూస్): పర్యావరణ భావజాల వార్తలు, కథనాలు రాసిన పాత్రికేయులను ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ "పాత్రికేయమిత్ర " అవార్డులతో సత్కరించనున్నట్లు ఈపీడీసీ కౌన్సిల్ పేర్కొంది. పర్యావరణ పరిరక్షణ భారతీయ సంస్కృతిలో భాగం, ఉగాది పండుగను పురస్కరించుకొని ఈ పోటీల ను నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ హెచ్ రంగయ్య శుక్రవారం మీడియాసమావేశంలో పేర్కొన్నారు. ఈ పోటీలో పాల్గొనే పాత్రికేయులు పర్యావరణానికి సంబంధించి రాసిన కథనానికే పోటీకి అర్హత ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సర కాలంలో రాసిన కథనాన్ని ఈనెల 25 లోపు పంపాలని,చిన్నా, పెద్దా పత్రికల తో సంబంధం లేదన్నారు. బై లైన్ కానీ, సంబంధిత సంస్థ ఐడీ కార్డు ఆధారంగా ఎంట్రీ పరిశీలన ఉంటుందని, విజేతలకు పర్యావరణ "పాత్రికేయ మిత్ర" అవార్డుతో పాటు సత్కారం ఉంటుందని తెలిపారు. పత్రికలకు పర్యావరణ భావజాలం లోపిస్తోందనే విమర్శలకు ధీటుగా తమ పాత్రికేయులతో అద్భుత కథనాలు రాయించి ఆ విమర్శ అపోహ మాత్రమే అని నిరూపించేలా పత్రికల యాజమాన్యాలు చొరవ తీసుకోవాలని కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది.

## పర్యావరణ పాత్రికేయ మిత్ర అవార్డుల కోసం ఆహ్వానం



ఇ-కోరుకొండ, మార్చి 14 (నిఘా న్యూస్): చారిత్రిక ప్రసిద్ధి గాంచిన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహెూత్సవాలు పురస్కరించుకుని ఐదవ రోజు శుక్రవారం స్వామివారి కోనేరు వద్ద చక్ర తీర్థం ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఆలయంలో యధావిధిగా పూజలు నిర్వహించిన తర్వాత రెండు పల్లకీలలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారు, అనంతపద్మనాభ స్వామి వారు, చక్ర పెరుమాళ్ళు స్వామి వార్లు గిరిప్రదక్షణగా చేరుకుని, కోనేరు ముఖమండపంలో ఆస్థాన పరిచి విశ్వక్సేనారాధనము, పుణ్యాహ వచనము, పంచామృత అభిషేకములు జరిపి చక్ర తీర్థం నిర్వహించారు. అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, రాంజీ ఆలయ వంశ పరంపర ధర్మకర్త ఎస్పీ రంగరాజ బట్టర్ ఆధ్వర్యంలో వేద పండితులు పాణింగపల్లి పవన్ కుమార్ ఆచార్యులు మంత్రోచ్చరణతో, అర్చక స్వాములు పెద్దింటి చంటిబాబు, నాగాచార్యులు తదితర స్వాముల సహకారంతో ఘనంగా చక్ర తీర్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మి సరోజ వీర గణేష్, బొరుసు బద్రి, గణేష్ మాజీ సర్పంచ్ వాకా నరసింహారావు, పంచాయితీ కార్యదర్శులు రమేష్ బాబు ,తదితరులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విస్తృత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి విజయవంతంగా తీర్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు, గ్రామ పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దడాల పుష్పరాగంకు శ్రీ శక్తి పురస్కారం




హైదరాబాద్/గోకవరం, మార్చి 14 (నిఘా న్యూస్): చిక్కడపల్లి త్యాగరాజ గాన సభలో హైకోర్టు న్యాయవాది ఎమ్ వెంకటేశ్వరి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో దడాల పుష్పరాగంకు శ్రీ శక్తి పురస్కారాన్ని అందించారు. తెలంగాణ తొలి శాసనసభాపతి, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్పర్సన్, వెన్నెల గద్దర్, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి మాజీ మంత్రి పుష్పలీల తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న సభలో ఆంధ్రప్రదేశ్ కాకినాడ జిల్లాకు చెందిన కాకినాడ వాస్తవ్యురాలు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు దడాల పుష్ప రాగంకు శ్రీ శక్తి పురస్కారాన్ని అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఈమె ఒక్కరే అవార్డు అందుకోవడం విశేషం. ఆమె తోపాటు అరుణోదయ సాంస్కృతిక సమైక్య అధ్యక్షురాలు విమలక్క, ప్రముఖ సినీ గాయని మధుప్రియ, రేలారే రేలా గంగ, ప్రముఖ సినీనటి జయవాణి, కూచిపూడి నాట్య గురువు ఆర్. మధులత తదితర మహిళలకు పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ సామాజిక సినీ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన యానాది కుటుంబాన్ని ఆదుకోవాలి



శ్రీకాళహస్తి, మార్చ్ 14 (నిఘా న్యూస్): రోడ్డు ప్రమాదానికి గురైన రమణ, సుబ్బరామయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని దళిత, యానాది సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఒకరు మరణించడం ఇద్దరికి గాయాలవడం జరిగింది కూటమి ప్రభుత్వంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న కట్టడి చేసే ప్రయత్నం చేయడం లేదన్నారు. కనీసం 108 అంబులెన్స్ లు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రమాదాలకు గురైనటువంటి వారు అక్కడికక్కడే మరణించడం జరుగుతుందన్నారు. పేదవారికి ప్రభుత్వం నుండి ఆదరణ కరువైందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన రజనీ కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యానాది కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జనమాల గురవయ్య, రోడ్డ గోపి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు చారుశీల, యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటయ్య, బత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో ఘనంగా హెూలీ వేడుకలు




భువనగిరి, మార్చి 14 (నిఘా న్యూస్): మున్సిపల్ పట్టణంలోని వివిధ పార్టీలకు చెందిన పుర ప్రముఖులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు ఆడిన హెూలీ వేడుకల్లో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు. పలువురితో కలిసి ఆటపాట ఆడిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను పండుగలు చాటి చెబుతాయని ఆయన అన్నారు. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవని, ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. హెూలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచారాలు, సాంప్రదాయాల గురించి తెలియజెప్పాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వ్యాపారస్తులు పుర ప్రముఖులు పోతం శెట్టి కరుణాకర్, దాత్రక్ దయాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాదూరి నరసింహ, మాజీ కౌన్సిలర్ ఈ రపాక నరసింహ, బెండ శ్రీనివాస్, పిట్టల బాలరాజు, బచ్చురాజు, నాకోటి రాము, సుధాకర్ జెర్సీ, పూస సత్యం, నువ్వుల నరసింహ, దేవేందర్ తదితరులు పాల్గొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హెూలీ సంబరాలలో ఎమ్మెల్యే నాయిని



వరంగల్, మార్చి 14 (నిఘా న్యూస్): హెూలీ పండుగ వేళ నగరంలో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ నియోజవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి వేడుక జరుపుకున్నారు. అనంతరం హనుమకొండ జిల్లా వరంగల్ జిల్లా కలెక్టర్ లు, పి.ప్రావీణ్య డాక్టర్ సత్య శారద వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు స్థానికంగా అధికారులతో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఇంటికి వెళ్లి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు ఢీ కన్వెన్షన్ హాల్ నిర్వహించి హెూలీ సంబరాల్లో పాల్గొని యువతను అలరించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వెంట వరద రాజేశ్వర్ రావు ఇవి శ్రీనివాస్ రావు, నాయకులు అధికారులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## ఇల్లందు కాంగ్రెస్ కార్యాలయంలో హెూలీ సంబరాలు



ఇల్లందు, మార్చి 14 (నిఘా న్యూస్): హెూలీ పండగ సందర్భంగా ఇల్లందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,పార్టీ కార్యకర్తలు ఆనందంగా ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, మాజీ సర్పంచ్ లు కల్తీ పద్మ, పాయం స్వాతి, ఎదలపల్లి అనసూర్య,బోళ్ల సూర్యం,చల్లా శ్రీనివాస్,పాయం ఆంజనేయులు, శివరాత్రి ఎల్లయ్య, బొల్లి రాజు, నరేష్, చింటూ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సరదా సంప్రదాయాల సందడిగా సాగిన హెూలీ వేడుక





ఇల్లందు, మార్చ్ 14 (నిఘా న్యూస్): ఇల్లందు పట్టణం మండలంలో హెూలీ వేడుకలు సంప్రదాయ రీతిలో సందడిగా కొనసాగాయి, పిల్లలు పెద్దలు హెూలీ వేడుకలు రంగులు చల్లుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కామ దహనం చేసిన ప్రాంతాల్లో పరదేశి కులస్తులు. పూజా కార్యక్రమాలు చేస్తూ తమ సంప్రదాయాలను కొనసాగించారు. మార్వాడీల ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే దేవతామూర్తుల ప్రదర్శన హెూలీ వేడుకలతో సందడిగా కొనసాగాయి. ఆర్య వైశ్యులు, మార్వాడీలు ఆటపాటలతో పట్టణంలో జరిగిన కార్యక్రమంలో భారీగా ప్రజలు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ఘనంగా సమ్మక్క సారక్క జాతర



దమ్మపేట, మార్చి 14 (నిఘా న్యూస్): దమ్మపేట మండలం చలమవ్వగూడెం గ్రామంలో బండారు బుజ్జి భద్రమ్మ దంపతుల ఆధ్వర్యంలో సమ్మక్క సారక్క ఐదు రోజుల జాతర వైభవంగా జరుగుతుంది. ఈ సందర్భంగా సమ్మక్క సారక్క దేవాలయం 20వ వార్షికోత్సవ సందర్భంగా భక్తులు సమ్మక్క సారక్క దేవతలకు నైవేద్యాలు సమర్పించి, నిప్పుల గుండాలు తొక్కి భక్తిని చాటుకున్నారు. ఐదు రోజులపాటు ఈ జాతర జరుగుతుందని భక్తులు సందర్శించి చివరి రోజు జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని బండారు బుజ్జి, భద్రమ్మ దంపతులు ఒక ప్రకటనలో తెలిపారు.

## బిఎమ్ఆర్ రెసిడెన్సీలో ఘనంగా హోలీ వేడుకలు




**కూకట్ పల్లి, మార్చి 14 (నిఘా న్యూస్):** హైదర్ నగర్ డివిజన్ శ్రీనివాస కాలనీ లోని బి ఎం ఆర్ రెసిడెన్సీలో హోలీ సంబరాలు కన్నుల పండుగగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగను చిన్న, పెద్ద అందరు కలిసి రంగులు చల్లుకుంటూ సంబురంగా గడిపారు. డీజే పాటలు సంస్కృతిగా నృత్యాలతో వేడుకలు అధ్యంతం అంబరాన్ని అంటాయి. మధ్యాహ్నం అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ నాయక్,మురారి, శ్రీనివాస్, ఆకుల వాసు, సుమన్ బాబూ, శ్రీహరి, విష్ణువర్ధన్ రెడ్డి చైతన్య కుమార్ రెడ్డి, నాగరాజు, గోపి కృష్ణ రెడ్డి, రమేష్, ఉన్నారు..

## హోలీ సంబరాలు



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 14 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో శుక్రవారం హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా చిన్న పిల్లలు, పెద్దలు, మహిళలు అందరూ పాల్గొని రంగులను చల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

## జల్పల్లిలో కుల మతాలకు అతీతంగా హోలీ



**పహాడీషరీఫ్, మార్చి 14 (నిఘా న్యూస్):** చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకునే హోలీ వేడుకలు జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు తీరొక్క రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హోలీ జరుపుకున్నారు. ఇక చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మహిళలు పెద్ద ఎత్తున హోలీ వేడుకలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు. యువకులు డప్పు చప్పుళ్లతో వీధుల్లో తిరుగుతూ హోలీ వేడుకలు జరుపుకున్నారు. శ్రీరామ కాలనీ చెందిన మాజీ కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, కపిల్ గౌడ్, నవీన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మనోజ్ తదితరులు జల్పల్లికి చెందిన షేక్ జహంగీర్ కు రంగులు చల్లారు. ఒకరి కొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్ని రంగులు ఉంటేనే ప్రకృతి అందం. అన్ని మతాలు కలిసి ఉంటేనే దేశానికి అందం అని అన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వైద్య పరికరాల పంపిణీ

### సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ ద్వారా అందజేసిన హుండాయ్ మోటార్స్





**ములుగు, మార్చి 14 (నిఘా న్యూస్):** హుండాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ ద్వారా సమారిటర్స్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో 27 లక్షలు విలువ చేసే వైద్య పరికరాలు హాస్పిటల్ కేర్ సామాగ్రిని శుక్రవారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వెంకటాపురం, ఏటూరు నాగారం మండల కేంద్రాలలో సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ నేతృత్వంలో అందించారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థ అధినేత రామకుమార్ హ్యుండై సిఎస్ఆర్ టీం సభ్యులు శ్రీకాంత్, సచిన్ పాల్గొన్నారు. కాగా హుండాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్,సమారిటర్స్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంద సంస్థకు రెండు హాస్పిటల్స్ తరఫున,గిరిజన సమూహాల తరఫున సూపరింటెండెంట్ కృతజ్ఞతలు తెలిపారు.

## అశ్వారావుపేటలో ఘనంగా హోలీ వేడుకలు



**అశ్వారావుపేట, మార్చి 14 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలంలో శుక్రవారం హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు. వాడవాడలా హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. కాలనీల్లోని ప్రధాన కూడళ్ల వద్దకు కాలనీ వాసులు చేరుకుని రంగులు చల్లుకున్నారు. చిన్నారులు, యువత, పెద్దలు స్నేహితుల వద్దకు వెళ్లి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఏటూరు నాగారంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

### బిఆర్ఎస్ కార్యకర్తలు పోలీసుల మధ్య తోపులాట



**ఏటూరు నాగారం, మార్చి 14 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద శుక్రవారం ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు (లక్ష్మణ్ బాబు) నేతృత్వంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ప్రజల తరఫున శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ ఉంటే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారనే భయంతో బిఆర్ఎస్ పార్టీ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరిని సీఎం.రేవంత్ రెడ్డి నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు నిచ్చిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా స్థానిక పోలీసులు అడ్డుకొని చెదరగొట్టే ప్రయత్నం చేయగా పోలీసులు, పార్టీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగి కొద్దిసేపటి తర్వాత సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్,ఎండి ఖాజా పాషా, రఘు,జాడి బోజారావు,కాళ్ల రామకృష్ణ, ఈసం రామ్మూర్తి, గండేపెల్లి నర్సయ్య,ఎండి వలిబాబా,వి. పోషాలు, వెంకటేశ్వర్లు,వావిలాల ముత్తయ్య, దేపాక శ్రీరాములు,గార ఆనంద్, రమేష్,బాసాని శేఖర్,వావిలాల కిషోర్, బట్టు రమేష్,మాదరి రామయ్య, కొండాయి చిన్ని ,రాంబాబు రామ్ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో విజయవాడను విజయవంతం చేయండి




**చంద్రగిరి, మార్చి14 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో ఏపీజీబీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ పాకాల,దామలచెరువు పంచాయతీలలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామయ్య,తిరుపతి జిల్లా అధ్యక్షులు రాము,కార్యదర్శి నాగభూషణం వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీ మోహన్ శుక్రవారం పిలుపునిచ్చారు. పాకాల,దామలచెరువు జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ తమ వద్ద వెట్టి చాకిరి చేయిస్తుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోక పోవడం ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మధుసూదన్ రావు,సిఐటియు మండల కన్వీనర్ ప్రసాద్,పాకాల పంచాయతీ అధ్యక్షులు గుణశేఖర్ రెడ్డి,కమిటీ సభ్యులు గణేష్, రాజు, మగేశ్వరి, దామల చెరువు పంచాయతీ నాయకులు చంద్ర, బాలకృష్ణ, చంగల్ రాయులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# లోకహితమే మతం కావాలి



### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**నంద్యాల/రుద్రవరం, మార్చి 14 (నిఘా న్యూస్):** లోకహితమే మతం కావాలని, లోక హితాన్ని కాంక్షించని ఏ మతం కూడా సమాజానికి ఎటువంటి ఉపయోగం ఉండదని, అందుకే సనాతన ధర్మం ఏ కార్యక్రమం మొదలు పెట్టినా లోకా సమస్తా సుఖినోభవంతు అనే ధ్యేయ వాక్యంతో పనిచేస్తుందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, రుద్రవరం మండలం, చిన్నకంబలూరు గ్రామంలోని రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. వాసాపురం వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధానార్చకులు వారణాసి గోపి శర్మ, మహిళలకు ఆచారాలు వ్యవహారాలు గురించి విపులీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పెనమడి వెంకట కృష్ణా రెడ్డి, హెచ్.వి. రమణారెడ్డి, దుత్తల శివారెడ్డి, గాజులపల్లి శ్రీనివాసులు, పాణ్యం కేశవరెడ్డి, మునగాల పుల్లారెడ్డి, జంగా భాస్కర రెడ్డి, ఎడవల్లి నాగేశ్వరరావు, నాగేశ్, తలారి వెంకట రమణ, చాకలి నాగయ్యతో టీచర్ నరసింహయ్య, అధ్యాపకులు గాయిత్రి, వై.ప్రసాద్, తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చైతన్య నాయుడుకు ఏపిఏఎంటి అవార్డు

### మ్యాథ్స్ ఒలంపియాడ్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి



**హైదరాబాద్, మార్చ్ 14 (నిఘా న్యూస్):** ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రేట్ మ్యాథమటీషియన్ దివంగత బాబాయ్ నాయుడు స్థాపించిన ఏపిఏఎంటి (ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ మ్యాథమటిక్స్ టీచర్స్) 51వ మాథ్స్ ఒలంపియాడ్ పరీక్షలలో హైదరాబాద్, మల్లాపూర్ కు చెందిన జాన్సన్ గ్రామర్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న మాస్టర్. కొడవలి చైతన్య నాయుడు అత్యధిక మార్కులు సాధించాడు. విద్యార్థి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మొదటి స్థానంలో నిలిచి విశేష ప్రతిభ చాటాడు. ఏ పీ ఏ ఎం టి సంస్థ ఆంధ్ర ప్రదేశ్, మంగళగిరి ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటి ప్రాంగణంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రామ లింగం చేతుల మీదుగా, మొదటి శ్రీరామానుజన్ పురస్కార గ్రహీత ప్రొఫెసర్.వి. కన్నన్ సమక్షంలో కొడవలి చైతన్య నాయుడు బంగారు పతకాన్ని అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు శ్రీనాథ్, కార్యదర్శి అనీల్ నాయుడు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లంబాడి మహిళల మధ్య ఎంపీ శబరి హోలీ వేడుకలు



**నంద్యాల, మార్చి 14 (నిఘా న్యూస్):** రంగుల పండుగ హోలీ వేడుకలను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లంబాడి మహిళల మధ్య ఆనందంగా జరుపుకున్నారు. శుక్రవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం బైరాపురం తాండ, గడివేముల మండలం ఎల్ కే తాండ, పై బోగుల, నంద్యాల మండలం అబాండంతాండ మహిళలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హోలీ వేడుకలను పురస్కరించుకొని చీరెలు పంపిణి చేసి లంబాడి మహిళల మధ్య ఆనందోత్సవాల రంగుల పండుగ జరుపుకున్నారు. ఈ రంగుల పండుగ మీ జీవితాల్లో, కుటుంబాల్లో సంతోషాన్ని నింపాలని, అందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కొందరు లంబాడి మహిళలు ఎంపీ డాక్టర్ శబరికి ఫోన్ ద్వారా తమ సమస్యలు చెప్పుకోగా, మరికొందరు మహిళలు వీడియో కాల్ ద్వారా ఎంపీ శబరికి హోలీ శుభాకాంక్షలు తెలిపి ఆనందంగా ముచ్చటించుకున్నారు. నా పార్లమెంట్ పరిధిలోని అన్ని తాండాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లంబాడి మహిళలకు హామీ ఇచ్చారు.

## వైభవంగా సత్య దేవుని కళ్యాణం



**రామంతపూర్, మార్చి 14 (నిఘా న్యూస్):** రామంతపూర్ లోని ఇందిరానగర్ శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం సత్యదేవుని కళ్యాణ మహోత్సవంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొన్నారు. ఆలయ ఈవో భారతి కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణ దాస్, అంబటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగా గౌడ్, వీణ, శీలం సుధా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులతో ఎమ్మెల్సీ కోదండరాం హోలీ సంబరాలు



**తార్నాక, మార్చి 14 (నిఘా న్యూస్):** తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరామ్ నివాసంలో శుక్రవారం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో పలువురు నాయకులు, జిహెచ్ఎంసి కార్మికులతో కలిసి కోదండరాం హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో హోలీకి ఒక ప్రత్యేకత ఉందని, పిల్లలు పెద్దలు ఆనందోత్సవాల మధ్య ఈ వేడుకలు జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఆయన హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఎం లక్ష్మణ్, అడిక్మెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్ మహిళా జన సమితి నాయకురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఫెవికాల్ ఛాంపియన్ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు



**రామంతపూర్, మార్చి 14 (నిఘా న్యూస్):** హోలీ పండుగ సందర్భంగా ఫెవికాల్ చాంపియన్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డి నగర్ లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. క్లబ్ అధ్యక్షుడు ఎల్లాచారి మాట్లాడుతూ హోలీ రోజున ఒకరు మీద ఒక చల్లుకునేది రంగులు కావు అని అనురాగాలు ఆప్యాయతలు కలిసిన పన్నిటి రంగుల జల్లులని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పూసల కనకచారి, విశ్వనాధుల రామకృష్ణ,కేతోజు రాఘవులు, బ్రహ్మాచారి, శంకర్ నరేందర్ రాజు, అరవింద్ ఫెవికాల్ ప్రతినిధులు ఫిరోజ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా చిన్నారుల హోలీ సంబరాలు



**మేడ్చల్, మార్చి 14 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ జోరుగా హుషారుగా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆనందల హరివిల్లులతో కేరింతలతో హోలీ పండుగను సెలబ్రేట్ చేసుకున్నారు. హోలీ పండుగ అంటేనే ఉదయం లేచిన వెంటనే చిన్నారులు తమ తోటి స్నేహితులపై రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపేస్తుంటారు. మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు లో చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




**హబ్సిగూడ, మార్చి 14 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మతులు, సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈనెల 15వ తేదీ శనివారం హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని 11 కెవి స్నేహపురి ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ హబ్సిగూడ ఏ.ఈ.వి.గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒకటిన్నర గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ సమయంలో స్నేహపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ, భవాని నగర్ సీట్ నెంబర్ 3, 4, 5, వి ఎస్ టి కాలనీ పార్ట్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు నుండి హెచ్ఎంటి కమాన్ వరకు, నాచారం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలి



**ఘట్ కేసర్, మార్చి 14 (నిఘా న్యూస్):** జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ ను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఘట్కేసర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీలో సస్పెండ్ చేసిన విధానాన్ని తప్పుపడుతూ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యుడు చామకూర మల్లారెడ్డి పిలుపు మేరకు ఘట్కేసర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వము ఆరు గ్యారంటీలో అమలు చేయాలి ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేసిన క్రమములో నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వం జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం అన్యాయమని వారిని సస్పెన్షన్ వెంటనే వ్యక్తివేయాలని డిమాండ్ చేస్తూ ఘట్కేసర్ లో నిరసన కార్యక్రమం చేపట్టమని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఘట్కేసర్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండారెడ్డి మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు బేతాళ నర్సింగరావు, జహంగీర్ ఘట్కేసర్ సహకార బ్యాంకు డైరెక్టర్ ఏసు లక్ష్మారెడ్డి మాజీ ఎంపీటీసీలు మంకం రవి, కొంత సుధాకర్, మందడి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కృపానిధి, అనుబయ్, ఖలీల్ భాయ్, ఆయూబు, పల్లె విజయ్ గౌడ్, రాజా, చారి, భానుక నవీన్, సుధాకర్, నరేందర్ రెడ్డి, రొట్టె యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, బోనాల నిఖిల్, ఎర్రోళ్ల సత్తి, భోగ అర్జున్, రాజేష్ గౌడ్, లక్ష్మయ్య, నాగేష్, సునీల్, మేడ్చల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని ఆంజనేయ నగర్ కాలనీలో ఘనంగా మహిళ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నేతలు అనిత, లలిత, నాగలక్ష్మి చందన సంగీత రమ్య ప్రియాంక భవాని హారిక తదితరులు పాల్గొన్నారు.

*–బోడుప్పల్, మార్చి 14 (నిఘా న్యూస్):*

# పదవ తరగతి విద్యార్థులకు ఆల్ఫోర్స్ లో ఘనంగా వీడ్కోలు



**రామడుగు, మార్చి 14 (నిఘా న్యూస్):** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో గురువారం అరోవోయిర్ పేరుతో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగితేనె ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా బహుజనుల హెూలీ



## బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్

**వరంగల్, మార్చి 14 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలంలోని చలపర్తి గ్రామంలో బహుజనులైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ల సమక్షంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హెూలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న రంగు రంగుల హెూలీ పండుగ సంబరాలను బహుజనులైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లతో పాటు గౌడ గీత కార్మికులు ఫోటో గ్రాఫర్ లతో కలిసి ఉత్సాహంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు భారత దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న హెూలీ పండుగ సంబరాల సందర్భంగా వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ రంగులు విరజిల్లే రంగుల కేళి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బహుజన నాయకులు కొమ్ముక బాబు బీసీ సంక్షేమ సంఘం నాయకులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ బాబ్జీ మాచినపల్లి రాజేంద్ర చారి ముత్యాల శివ ముదిరాజ్ కలకొండ సత్యం చారి గౌడ సంఘం నాయకులు పూజారి రాజు గౌడ్ పూజారి రాంబాబు గౌడ్ పూజారి తిరుమలేష్ గౌడ్ గొడిశాల రవి గౌడ్ కోటగిరి శంకర్ గౌడ్ నెదురు నాగరాజు ముదిరాజ్ కొండ్లె అశోక్ కొండ్లె శ్యామ్ చెల్లోజి రాజు చారి మేకల రాజేందర్ ముదిరాజ్ గిరి నరేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

# పాకాలలో ఘనంగా హెూలీ సంబరాలు



**పాకాల, మార్చి 14 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఇరంగారిపల్లి పంచాయతీ శ్రీనివాసపురంలో శుక్రవారం ఘనంగా హెూలీ పండుగ సంబరాలు మహిళలు, యువత, చిన్న పిల్లలు జరుపుకున్నారు. ఒకసారి శివుడు చాలా కాలం పాటు తపస్సు చేసుకుంటుంటే, శివుడి తపస్సుని భంగం చేసి పార్వతిని మోహించాలని, శివుడి మీద ప్రేమ బాణం వేశాడు. కోపించిన శివుడు తన మూడో కన్ను తెరిచి కాముడిని భస్మం చేసేశాడు. ఈ సంఘటన జ్ఞాపకార్థంగానే హెూలీ రోజున కామదహనం చేస్తారు. హెూలీ పండుగ భారతీయ సంస్కృతిలో ఐక్యత,ఆనందాన్ని పెంచుతుంది. చిన్న పిల్లలతో మొదలుకొని, యువకులు,మహిళలు,పెద్దలు కలిసి హెూలీ వేడుకలలో పాల్గొని,రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇక చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున హెూలీ వేడుకలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు.

# కృష్ణవేణి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



**హైదరాబాద్, మార్చి 14 (నిఘా న్యూస్):** కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ కాప్రా బ్రాంచ్ లో అన్యువల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా సంగాని రాజు, అకాడమిక్ మేనేజర్ మురళి, జోనల్ మేనేజర్ జావేద్ అలీ,అతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రేగళ్ల సతీష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని విజయాలు సాధించాలని సూచించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కాప్రా బ్రాంచ్ లో టీచింగ్ స్టాఫ్ ప్రత్యేక సద్ధ తీసుకొని విద్యార్థులను తీర్చిదిద్దడంలో ముందున్నారన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కాప్రా టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ మమత, రవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రమకాల ధ్యానాలు





**గోకవరం, మార్చి 14 (నిఘా న్యూస్):** క్రైస్తవుల అత్యంత ప్రాముఖ్యత సంతరించుకునే పండుగలలో ఒక్కటైన ఈస్టర్ పండుగ, ఈస్టర్ పండుగకు ముందుగా 40 దినాలు అత్యంత భక్తి శ్రద్ధలతో క్రైస్తవ సహెూదరి. సహెూదరులు శ్రమ కాలజ్ఞాన కూడికలు జరుపుకుంటారు. గోకవరం సెయింట్ జాన్స్ లూథరన్ దేవాలయంలో ఈ శ్రమకాల ్ఞన కూడికలు అత్యంత భక్తితో నిర్వహించారు. ఈ శ్రమకాల జ్ఞానంలో ప్రథమ భాగము భస్మ బుధవారంతో ప్రారంభం అవుతుంది. ప్రతి దినం కూడా ఆ ప్రాంతాల నుండి వాక్యాన్ని అభ్యాసం చేసుకున్న దైవ సేవకులు క్రైస్తవులందరికీ దేవుని శ్రమల గురించి వివరిస్తూ ఉంటారు. ఉపవాసంతో అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారు. సంఘ కాపరి రెవరెండ్ వార జాషువా, సంఘానికి చెందిన సంఘ పెద్దలు ఈ కార్యక్రమాన్ని 40 దినాలు క్రమం తప్పకుండా నడిపిస్తూ ఉంటారు, స్త్రీల సమాజం, యువజనులు, సండే స్కూల్ పిల్లలు, సంఘం అంతా కలిసి దేవుని ఆశీర్వాదాలు పొందాలని సంఘ కాపరి కోరారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేత



**బెల్లంకొండ, మార్చి 14 (నిఘా న్యూస్):** మండలంలోని పాపాయపాలెం బీసీ హాస్టల్ నందు ఆర్ మ్ పి డాక్టర్ పింగళి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నులు వితరణ చేశారు. ఈ సందర్భంగా పింగళి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలా ఇవ్వడం ఆనందకరంగా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వలిగొండలో ఘనంగా హెూలీ వేడుకలు



**వలిగొండ, మార్చి 14 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం హెూలీ సంబరాలు శ్రీ మార్కండేయ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ మార్కండేయ అసోసియేషన్ అధ్యక్షులు మిర్యాల భాస్కర్ మాట్లాడుతు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ హెూలీ వేడుకలో అసోసియేషన్ కుటుంబ సభ్యులందరితో కలసి జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగరి రమేష్, రాపోలు శ్రీనివాస్, గంజి వెంకటేశ్వర్లు, మిర్యాల వేంకటేశం, నామాల జగన్మోహన్, దొంత శ్యామ్, కిరణ్, పెండం విఘ్నేష్, రచ్చ మధు, యెలగందుల లెనిన్, మణి, రచ్చ సంతోష్, కె ఉమా శంకర్, చిందం భాను, గంజి గణేష్, మేన గణేష్, సి.పరమేష్, జి.మనోహర్, పి.రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారెడ్డిపల్లిలో చిన్నారుల హెూలీ సంబరాలు



**మద్దూర్, మార్చి 14 (నిఘా న్యూస్):** హెూలీ పండుగ సందర్భంగా మద్దూర్ మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం చిన్నారులు ఒకరికొకరు రంగులు చల్లుతూ హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలతో పాటు పెద్దలు, మహిళలు, యువకులు పోటీపడి రంగులను వేసుకొని ఉత్సహంగా గడిపారు. పండుగను పురస్కరించుకుకొని మండల కేంద్రంలో వ్యాపార దుకాణాలను స్వచ్ఛందంగా బంద్ చేసి కుబుంభమంత హ్యాపీగా గడిపారు. వసంత రుతువులో వచ్చే అతి ముఖ్యమైనది హెూలీ పండుగ, హిందూ క్యాలెండర్ ప్రకారం పాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి నాడు ఈ పండుగను జరుపుకుంటారు. అందుకే ఈ పండుగను హేలీ పూర్ణిమ అని కూడా అంటారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వయసుతో సంబంధం లేకుండా భారత దేశంతో పాటు పలు దేశాల్లో ఈ హెూలీ పండుగను జరుపుకుంటారు. హెూలీ అంటే రంగులు చల్లుకునే పండుగ కాదు. కానీ ప్రస్తుత కాలంలో రంగుల పండుగగా స్థిరపడింది. ఈ పండుగ మహాభారతకాలం నుంచే వాడుకలో ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ హెూలీ సంబరాల్లో చిన్నారులు బి. ఆకాష్, శృతి, అనిల్ కుమార్, లాస్య, శ్రీకాంత్, కావేశ్వరి, మరి కొంతమంది చిన్నారులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం



**బెల్లంకొండ, మార్చి 14 (నిఘా న్యూస్):** మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామం ఎస్టీ కాలనీలో ఉన్న ఎంపీ పిఎస్ పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడి బడి ఎదురుగా ఐదు అడుగుల మేర ఇంకుడు గుంతను గత రెండు నెలల క్రితం తీసి వదిలేశారు. నాటి నుండి నేటి వరకు ఆ గుంత వద్ద ఎలాంటి పనులు చేపట్టడం గాని ఆ గుంతను పూడ్చి వేయడం కానీ చేపట్టకపోవడంతో విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గుంత వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయానికి గురవుతున్నారు. అంగన్వాడి పాఠశాలలో 15 మంది ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఒకటి రెండు తరగతులలో 15 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తీసిన గుంతను పూడ్చి వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు కోరుతున్నారు.





హెూలీ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలలో చిన్నారులు హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ నగర్ గాయత్రీ నగర్ లక్ష్మీ నగర్ తదితర ప్రాంతాలలోని చిన్నారులు పెద్దలు హెూలీ వేడుకలలో పాల్గొన్నారు.

*–బోడుప్పల్, మార్చి 14 (నిఘా న్యూస్):*

# మేడ్చల్ లో బిఆర్ఎస్ నేతల నిరసన

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**మేడ్చల్, మార్చి 14 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం నిరసిస్తూ కేటీఆర్ పిలుపుమేరకు మేడ్చల్ పట్టణంలోని వివేకనంద విగ్రహం దగ్గర బిఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. నిరసన చేపడుతున్న నిరసన కారులను పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేశారని అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయానంద్ యాదవ్, సుదర్శన్, జగన్ గౌడ్, రాజ మల్లారెడ్డి, అకిటి నవీన్ రెడ్డి, విష్ణు చారి, రాజు గౌడ్, సందీప్ గౌడ్, రాజకుమార్, వెంకట్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు



**అంబర్ పేట, మార్చ్ 14 (నిఘా న్యూస్):** హెూలీ పండుగ సందర్భంగా వైన్ షాపులు మూసీ వేసి ఉండటాన్ని ఆసరాగా చేసుకుని తన ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా మద్యాన్ని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని కాచిగూడ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కాచిగూడ కమేళా పక్కన ఉన్న శాస్త్రి నగర్ బస్తీకి చెందిన శ్యామ్ శంకర్ రాజోలి(35) శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా ఉదయం తన ఇంట్లో రహస్యంగా మద్యాన్ని అధిక ధరలకు కస్టమర్లకు విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న కాచిగూడ ఎస్ఐ నరేష్ సిబ్బందితోపాటు అక్కడికి వెళ్లి శ్యామ్ శంకర్ ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 10 బాటిళ్ల విస్కీని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హెూలీ వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి



**గన్నేరువరం, మార్చి 14 (నిఘా న్యూస్):** మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో క్యాంపు ఆఫీసులో హెూలీ వేడుకల్లో పాల్గొన్న గన్నేరువరం మండల కాంగ్రెస్ నాయకులు. హెూలీ సంబరాలలో రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, కరుణాకర్ రెడ్డి, మల్లేశం, సంపత్ రెడ్డి, సంగు వేణు మండల నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం



**బెల్లంకొండ, మార్చి 14 (నిఘా న్యూస్):** మండలంలోని నాగిరెడ్డి పాలెం ఎస్టి కాలనీలో అల్లూరి చెంచమ్మ కొద్ది రోజులుగా అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు వారి కుటుంబానికి తెదేపా కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామి రెడ్డి మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. తమ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలోతిప్పిరెడ్డి కిచ్చారెడ్డి, బద్దూరి వీరారెడ్డి, బద్దూరి వెంకటకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, చావలి ఎరుకలయ్య, బూతుకూరి గోవిందరెడ్డి, శ్రీరామ్ మూర్తి, వెంకటేశ్వర్లు, పాస్టర్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## రామక్క మృతికి టిడిపి నివాళులు



**కొలిమిగుండ్ల, మార్చి 14 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి మాతృమూర్తి రామక్క(78) గత కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకుడు ఐ.వి పక్కిరారెడ్డి, అంబటి జయలక్ష్మి రెడ్డి, తోట అమర్నాథరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, నంద్యాల ప్రసాద్, వెన్నపూస రామచంద్రారెడ్డి, పల్లె వెంకట్రామిరెడ్డి ఇంకా తదితర నాయకులు కలిసి రామక్క మృతదేహానికి నివాళు లర్పించి మృతురాలి కుటుంబ సభ్యులకు వారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సలిగంజి నరసింహకు సిపిఎం నివాళులు



**వలిగొండ, మార్చి 14 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ వార్డ్ మెంబర్ సలిగంజి నరసింహ గురువారం అకాల మరణం చెందారు. శుక్రవారం కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు, గోపరాజుపల్లి సిపిఎం శాఖ కార్యదర్శి ఎనుగుల నరసింహ, వారి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సంగపాక బిక్షపతి, సహాయ కార్యదర్శి సలిగంజి రాజయ్య, సలిగంజి నరసింహ, సలిగంజి వెంకటేశం,రుద్రపల్లి లింగయ్య, సంగపాక శంకర్, సలిగంజి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వార్డ్ సభ్యుడు సలిగంజి నరసింహ మృతి



**వలిగొండ, మార్చి 14(నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్స్ సలిగంజి నరసింహ ఆకస్మిక మృతి చెందడంతో గోపరాజు పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, సీనియర్ నాయకులు పాలకూర్ల మల్లేశం, పులగూర్ల లింగారెడ్డి, కీసర్ల భరత్ రెడ్డి,చిల్లర స్వామి, ఏనుగుల రాములు, గాజుల రాజయ్య, వల్లమల్ల బిక్షపతి, ఊదరి దశరథ, రుద్రపల్లి యాదయ్య, సలిగంజి బిక్షపతి, సలిగంజి రామ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




పీర్జాదిగూడ మాజీ మేయర్ పై కేసు నమోదు పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ తో పాటు పలువురు శుక్రవారం హెూలీ వేడుకల సందర్భంగా పలని కన్వెన్షన్ లో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలుముల అజయ్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, యాసారం మహేష్‌రెడ్డి, శివారెడ్డి, సూర్య ప్రకాష్ తదితరులు ఉన్నారు.

*-పీర్జాదిగూడ, మార్చ్ 14 (నిఘా న్యూస్):*



**బోడుప్పల్ మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ సీనియర్ నేత మంద సంజీవరెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తో పాటు పలువురు కార్పొరేటర్లు నేతలు పాల్గొన్నారు.**

*-బోడుప్పల్, మార్చ్ 14 (నిఘా న్యూస్):*

# దేశంలో పెరుగుతున్న సహ జీవన సంబంధాలు

- **పాశ్చాత్య దేశాల అలవాట్లకు బానిసలు కావద్దు**
- **ఆల్ ఇండియా హిందుస్థాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొట్ల సాయిలు**



SAILU BOTLA
PRESIDENT

**నాగారం, మార్చి 14 (నిఘా న్యూస్):** భరత దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న పెళ్లి కాకుండా సహజీవనం చేసే పాశ్చాత్య దేశాల అలవాట్లు పెరిగి పోతుండడంతో భరత దేశ సంస్కృతి సాంప్రదాయాలు మంట కలుస్తున్నాయని ఆల్ ఇండియా హిందుస్థాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొట్ల సాయిలు అన్నారు. భారతదేశం ఒక సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా ఉండేదని, ఒకప్పుడు భారతదేశ స్త్రీ అంటే గౌరవ మర్యాదలు ఉండేవని ఆయన అన్నారు. భారతదేశం నుండి ఇతర దేశాలకు వెళ్లే వారి వలసలు ఎక్కువ కావడంతో వాళ్లు అక్కడ చేసినటువంటి అలవాట్లను తిరిగి వచ్చి మన భారతదేశంలో ఆ అలవాట్లకు పునాదులు వేస్తూ భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను మంట కలుపు తున్నారని ఆయన అన్నారు. దేశంలో రోజురోజుకీ లివింగ్ రిలేషన్షిప్ అనగా పెళ్లి కాకుండానే సహజీవనం చేసే పాశ్చాత్య దేశాల అలవాట్లు మన దేశంలోనికి విస్తృతంగా వస్తున్నాయని వాటిని అరికట్టే దిశగా ప్రభుత్వాలు, కోర్టులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మనదేశంలో ఇప్పటికే చాలా చోట్ల సహజీవనం చేసి పిల్లలను కనీ చెత్త కుప్పలలో రోడ్ల పక్కన ఇతర స్థలాలలో పిల్లలను వదిలేస్తున్నారని ఎన్నో కథనాలు చూస్తున్నామని ఆయన అన్నారు. మన దేశ సంప్రదాయ సంస్కృతులు కొనసాగాలంటే పాశ్చాత్య దేశాల అలవాట్లకు అడ్డుకట్ట వేయాలని లేనట్లయితే దేశంలో పిల్లలను పుట్టించే సామర్థ్యం తగ్గిపోతుందని జనాభా రోజు రోజుకి తగ్గిపోతుందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. పాశ్చాత్య దేశాల అలవాట్ల వలన మన దేశంలో లైంగిక దాడికి పాల్పడే వారిపై హత్యలు జరుగుతున్నాయని ఇలాంటి చర్యలకు అడ్డుకట్ట వేయకుంటే మరిన్ని ఆత్మహత్యలు, హత్యలు జరిగే అవకాశం ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాశ్చాత్య దేశాల అలవాట్లను దృష్టిలో పెట్టుకొని కోర్టులు తీర్పు ఇచ్చినట్లయితే మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు మరికొన్ని కాలాలు భద్రంగా ఉంటుందని ఆయన కోరారు. ఇప్పటికే ప్రపంచంలో జనాభాలో ఒకటవ స్థానంలో ఉన్నామని ఈ అలవాట్ల వలన మరల వెనుకబడి పోతామని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశం ఒక గొప్ప సంస్కృతి సాంప్రదాయాల నిలయంగా ప్రపంచ దేశాల దృష్టి మరల్చే దిశగా అభివృద్ధిలో కొనసాగుతున్నామని, మన సాంప్రదాయాలకు ఆటంకం కలగకుండా చూడాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని ఈ చర్యలకు అడ్డుకట్ట వేయాలని ఆయన దేశ ప్రజలను, నాయకులను, ప్రభుత్వాలను, కోర్టులను కోరారు.

# కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం శ్రీనివాసరావు మృతి

### నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ



**మధిర, మార్చి 14 (నిఘా న్యూస్):** మధిర పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకులు మధిర ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆదిమూలం శ్రీనివాసరావు గురువారం రాత్రి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆదిమూలం శ్రీనివాసరావు మృతి వార్త తెలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, శ్రీనివాసరావు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడని ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. శ్రీనివాస రావు పార్థీవ దేహం వద్ద నివాళు లర్పించిన వారిలో జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మధిర ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు, రంగా హనుమంతరావు, చావా వేణు,దారా బాలరాజు, అద్దంకి రవి, కర్నాటి రామారావు,తదితర నాయకులు ఉన్నారు.

# శ్రీ గాయత్రి దేవాలయ మహా సంప్రోక్షణ





**శామీర్ పేట, మార్చి 14 (నిఘా న్యూస్):** శ్రీ గాయత్రీ దేవాలయ మహాసంప్రోక్షణ వేద పండితుల మంత్రోచ్చరణలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో మహాగణపతి, శివ పంచాయతన, సుబ్రహ్మణ్య, ఆంజనేయ, రాఘవేంద్ర స్వామి, నవగ్రహ పరివృత గాయత్రీ దేవాలయ మహాసంప్రోక్షణ కార్యక్రమం ఆలయ వ్యవస్థాపకులు, వాక్ బ్రహ్మ, శిశుపరివ్రజక డాక్టర్ ఎస్ వి ఎల్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో (కామదహన పూర్ణిమ హెూలీ 14 మార్చ్ శుక్రవారం నుండి 16 మార్చ్ 2025 ఆదివారం వరకు) శ్రీ రాఘవేంద్ర సేవాసమితి, సనాతన గురు సంప్రదాయ ప్రతిష్ఠానము వారి సంయుక్త నిర్వహణలో మహా సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ వి ఎల్ ఎన్.మూర్తి మాట్లాడుతూ శ్రీ గాయత్రీ మహా క్షేత్రము గణపతి, శివ, సుబ్రహ్మణ్య, ఆంజనేయ, రాఘవేంద్ర, నవగ్రహదేవతలో కొలువుదీరిన ఈ దేవాలయము ప్రతిష్ఠ జరిగి రెండు దశాబ్దాలు పూర్తయిన తరుణంలో మహా సంప్రోక్షణ, బ్రహ్మకళశాభిషేకములు, దేవాలయ కుంభాభిషేకములు నిర్వహించాలని కార్యవర్గము నిర్ణయించిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలను శతాధిక ప్రతిష్ఠాచార్య, చతుర్వేది డాక్టర్ వంశీకృష్ణ ఘనపాఠి పర్యవేక్షణలో అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం ఉదయం దేవతా మూర్తులకు అభిషేకం, ప్రతిష్ఠా యాగ ప్రారంభః, శాంతిపాఠము, గణపతి పూజ, యాగసంకల్పః, ఋత్విగ్వరణమ్, దీక్షాప్రవేశః, స్వస్తిపుణ్యాహవాచనమ్, రక్షాబన్ధనమ్, అంకురారోపణమ్, అఖండ దీపారాధనమ్. మాతృకాపూజనమ్, అగ్నిప్రతిష్ఠాపనమ్, షట్పాత్ర ప్రయోగః, దీక్షాహెూమః, యాగశాలాసంస్కారః, ద్వారతోరణపూజా, మహాధ్వజస్థాపనమ్, వాస్తు మణలదేవతావాహనం, మధ్యాహ్నం వాస్తుహెూమః, యోగినీ వేదికాస్థాపనమ్, చతుష్షష్టి యోగినీబలిః, గ్రహవేదికా స్థాపనమ్, క్షేత్రపాలక వేదికాస్థాపనమ్, సర్వతో భద్రమణల దేవతావాహనమ్, బ్రహ్మకలశ స్థాపనమ్, లలితా సహస్రనామార్చన, సువాసినీపూజ, పూర్ణాహుతిః, నీరాజన మన పుష్ప తీర్థ ప్రసాద వినియోగః శనివారం ఉదయం గణపతివన్దనమ్, పీఠపూజ, షట్పాత్రప్రయోగః, దీక్షాహెూమః, పంచవింశతికలశ సపనమ్, మూలమంత్రహెూమః, దీక్షాహెూమః, మండల దేవతా హెూమః, నవగ్రహ హెూమం మధ్యాహ్నం 3 గంటలకు బ్రహ్మ కలశ దేవతా హెూమః, ప్రధాన దేవతా మూలమంత్ర హెూమః, కళాహెూమః, రుద్రహెూమః నీరాజనమన్త్రపుష్ప తీర్థప్రసాద వినియోగః, ఆదివారం ఉదయం గణపతివన్దనమ్, షట్పాత్రప్రయోగః, దీక్షాహెూమః, శాన్తిపౌష్టికహెూమః, గాయత్రీమంత్ర హెూమః, మహాపూర్ణాహుతిః, కలశోద్వాసనమ్, 11 గంటలకు బ్రహ్మకలశాభిషేకము, శిఖరములకు కుంభాభిషేకము, అవభృథః, దక్షిణాదానమ్ 12 గంటలకు ధర్మ దర్శనం, ఆశీర్వచనం, ప్రసాద వినియోగ, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని సేవించాలని ఆయన కోరారు.

# తీరనున్న డయాలసిస్ రోగుల కష్టాలు

- **నియోజకవర్గంలో మరో 10 డయాలసిస్ బెడ్లు**
- **16న కొత్తగూడెం, పాల్వంచ కేంద్రాల్లో డయాలసిస్ ను ప్రారంభించనున్న కూనంనేని**



**పాల్వంచ, మార్చి 14 (నిఘా న్యూస్):** పేదవర్గాల ప్రభుత్వ వైద్య శాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేస్తున్న కృషి ఫలిస్తోంది. నియోజకవర్గంలో డయాలసిస్ సేవలను విస్తరించాలనే లక్ష్యంతో నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం ఆస్పత్రిరో డయాలసిస్ మిషనలు పెంచి సేవలను విస్తరించడంతో అదేవిహంగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని సాధించడంలో కూనంనేని సఫలీకృతులయ్యారు. అసెంబ్లీ ఎన్నికలవరకు నియోజకవర్గంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో కేవలం ఐదు యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉండగా ఎమ్మెల్యేగా కూనంనేని గెలిచిన అనంతరం డయాలసిస్ రోగుల ఇబ్బందులను గుర్తించి మిషిన్ల సంఖ్యను పెంచేందుకు కృషిచేశారు. పలుమార్లు రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రులను, వైద్యశాఖ ఉన్నతాధికారులను సంప్రదించి నియోజకవర్గానికి ఏడాదికాలంలో అదనంగా 15 యంత్రాలను మంజూరుచేయించ గలిగారు. ప్రస్తుతం పాల్వంచలో ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు, కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రస్తుతం ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. మార్చి 16న కూనంనేని చేతులమీదుగా నూతనంగా మంజూరైన మిషన్లు



ప్రారంభింపచేయనున్నారు. నియోజకవర్గంలో 20 మిషన్లు డయాలసిస్ రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుండగా ప్రతి రోజు రెండొందల మందికి డయాలసిస్ సేవలు అందనున్నాయి. కొత్తగూడెం ఆస్పత్రిలో 15 మిషిన్లకు పెంచేందుకు కృషి జరుగుతోంది, ఎందుకు సంబందించిన సర్వే కూడా పూర్తి కాగా నెలరోజుల వ్యవధిలో మరి ఐదు మిషిన్లు మంజూరు కానున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా ఏ నియోజకవర్గంలోనూ ఇరవై మిషన్లు అందుబాటులో లేని పరిస్థితి ఉండాగా కేవలం కొత్తగూడెం నియోజకవర్గంలో కూనంనేని కృషితో పేద రోగులకు 20 మిషన్లు డయాలసిస్ సేవలు అందనున్నాయి. ప్రభుత్వ వైద్య శాలల్లో డయాలసిస్ యంత్రాలు అందుబాటులోకి రావడంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఒక్క సిట్టింగుకు సుమారు రూ.3 వేల నుంచి రూ.6వేలు వెచ్చించి పేదలు ప్రాణాలు నిలుపుకునే పరిస్థితులు అధిగమించినట్లైంది. డయాలసిస్ యంత్రాల మంజూరు కోసం, ప్రభుత్వ వైద్యం బలోపేతం కోసం కూనంనేని చేస్తున్న కృషిని పేదవర్గాల హర్షిస్తున్నాయి.



హెూలీ వేడుకలను గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అతని కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.

*-అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 14 (నిఘా న్యూస్):*

## ఘనంగా ఎర్రగుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మెూత్సవాలు

### స్వామివారి రథాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్, మార్చి 14 (నిఘా న్యూస్):** శ్రీ ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మెూత్సవాల సందర్భంగా హసన్పర్తి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు నుంచి ఎర్రగట్టుగుట్ట బ్రహ్మెూత్సవాలకు వెళ్లే స్వామివారి రథాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే ఎర్రగుట్టు గుట్ట దేవస్థానం ధర్మకర్తలను శాలువాతో సత్కరించి బ్రహ్మెూత్సవాలను విజయవంతం చేయాలని పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ దంపతులతో జిల్లా ఎస్పీ హెూలీ వేడుకలు





**నారాయణపేటఎ మార్చ్ 14 (నిఘా న్యూస్):** శుక్రవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీసులతో కలిసి హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుండి సాయుధ పోలీసులతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బంగ్లాకు స్వయంగా వెళ్లి కలెక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలీస్ అధికారులకు సిబ్బందికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచారు. అనంతరం ఎస్పి కార్యాలయానికి చేరుకొని ఎస్పీ పోలీస్ సిబ్బందితో కలిసి ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ, పోడి రంగులు చల్లుతూ సందడి చేశారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీసులకు హెూలీ పంగడ శుభాకాంక్షలు తెలిపారు.

## యాడారం గ్రామంలో హెూలీ సంబరాలు



**శామీర్ పేట, మార్చి 14 (నిఘా న్యూస్):** శామీర్ పేట మండలం యాడారం గ్రామ వ్యాప్తంగా ప్రేమ ఆప్యాయత ఆనంద ఉత్సాహాల మధ్య చిన్న పెద్ద తేడా లేకుండా శాంతికి సౌభ్రాతృత్వానికి ప్రతీక, కొత్త వసంతానికి స్వాగతం పలుకుతూ హెూలీ పండుగ తమ జీవితాల్లో మరెన్నో సప్తవర్ణ శోభితం చేయాలని రంగుల హరివిల్లు నింపాలని ప్రతి ఒక్కరు ఆనంద ఉత్సాహాల మధ్య హెూలీ పండుగ సంబరాలు జరుపుకుంటూ రంగుల హరివిల్లు విరజల్లుతూ రసాయనాలు కలిపిన రంగులను పూసుకోకుండా పకృతి సిద్ధమైన రంగులను వాడమే ఉత్తమమని హెూలీని సురక్షితంగా జరుపుకోవాలని ఆశిస్తూ ప్రతి ఒక్కరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగోళ్ల. హనుమాన్ దాస్, మండల యూత్ అధ్యక్షులు బి.నరసింహ రెడ్డి (బిఎన్ఆర్), కృష్ణ, నాగష్, రవి, మల్లికార్జున్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకల్లో మత్తు దందా



**హైదరాబాద్ మార్చి 14 (నిఘా న్యూస్):** హైదరాబాద్ లో హోలీ వేడుకల్లో గంజాయితో తయారుచేసిన కుల్ఫీ, ఐస్క్రీమ్, గంజాయి బాల్స్ విక్రయిస్తున్న ముఠాను స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లోయర్ దూల్పేట్లోని మల్చిపురాలో కుల్ఫీ, ఐస్క్రీమ్, బర్ఫీ స్వీటులో, సిల్వర్ కోటెడ్ బాల్స్ గంజాయి వినియోగిస్తూ సంబరాలు జరుపుకొన్నారు. విషయం తెలుసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి 100 కుల్ఫీ, 72 బర్ఫీ స్వీట్లు, సిల్వర్ కోటెడ్ బాల్స్ను స్వాధీనం చేసుకున్నారు.

## దళితులను తక్కువచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ : ఎంపీ చామల

**హైదరాబాద్,మార్చి14(నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళితులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, అది అందరికి తెలుసునని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ స్పందించారు. గతంలో బీఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బీఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేడ్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మూడు జిల్లాల విద్యార్థులకు గుడ్‌న్యూస్

### మరో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు చర్యలు

**హనుమకొండ, మార్చి14(నిఘా న్యూస్):** హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. భవిష్యత్ అవసరాల దృష్ట్యా 100 ఎకరాల విశాలమైన స్థలంలో ఈ క్యాంపస్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ క్యాంపస్ ఏర్పాటయితే.. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ విద్య ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో మరిన్ని సీట్లు అందుబాటులోకి రానున్నాయి. వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల విద్యార్థులకు అనువుగా ఉండేలా ఎల్కతుర్తిని ఎంపిక చేశారు. గురువారం (మార్చి 13న) హన్మకొండ జిల్లాకు వచ్చిన అధికారులు.. క్యాంపస్ ఏర్పాటుకు భూమిని పరిశీలించి, కలెక్టర్‌తో చర్చలు జరిపారు. రెండేళ్లలో క్యాంపస్ సిద్ధం కావచ్చని అధికారులు చెప్తున్నారు. హన్మకొండ జిల్లాలో కొత్త ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుతో చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు ఉన్నత విద్య సులభతరం కానుంది. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుండటం విశేషం. ఎల్కతుర్తి మండల కేంద్రంలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్ నిర్మాణం జరుగుతుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో ట్రిపుల్ ఐటీలో మరిన్ని సీట్లు అందుబాటులోకి వచ్చి, మరింత మంది విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుంది.

## తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టిటిడి

### సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం

### టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం

### బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక

**తిరుమల,మార్చి14(నిఘా న్యూస్):** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ,బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌కు భూమిపూజ

**కర్నూలు,మార్చి14(నిఘా న్యూస్):** పత్తికొండ మండలం, దూదేకొండ రెవెన్యూ గ్రామం, కోతిరాళ్ళ గ్రామ పంచాయతీ మజారా కన్నికదిన్నె గ్రామం వద్ద రూ.11 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి, టీజీ భరత్, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్, ఎంపీ బస్తి పాటి నాగరాజు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ డా.గెడ్డం శేఖర్ బాబు, పీడీ ఉమాదేవి, ఆర్డీవో భరత్ నాయక్, ఎమ్మార్వో రమేష్ వాల్మీకి కార్పొరేషన్ డైరక్టర్ బొజ్జమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు తిక్క రెడ్డి, బత్తిన వెంకట్రాముడు, సాంబశివరెడ్డి తుగ్గలి నాగేంద్ర తదితరుల పాల్గొన్నారు.

## తిరుమలలో వైభవంగా

# పౌర్ణమి గరుడ సేవ



తిరుమలలో అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడి గరుడ సేవను టీటీడీ వైభవంగా నిర్వహించింది. అర్చకులు స్వామివారి వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపారు. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా దీనిని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు ఆలయ వీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. ఆలయ మాడవీధులు గోవింద నామస్మరణతో మార్మోగాయి. - తిరుమల, మార్చ్ 14 (నిఘా న్యూస్):

# కావాలనే కాంగ్రెస్ నాయకుల రాద్ధాంతం

### జగదీశ్‌రెడ్డి మాటలను వక్రీకరించే యత్నం : తలసాని



**హైదరాబాద్,మార్చి13(నిఘా న్యూస్):** అసెంబ్లీలో అందరికి సమాన హక్కులు ఉంటాయన్న జగదీశ్‌రెడ్డి మాటలను కాంగ్రెస్ నాయకులు వక్రీకరిస్తూ, అనవసర రాద్ధాంతానికి తెర తీస్తున్నారని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. కాంగ్రెస్ సభ్యులే స్పీకర్‌ను అవమానించినట్లుగా మాట్లాడుతున్నారని, ఆ పార్టీ నేతల మాటలు విచిత్రంగా ఉన్నాయని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉంటాయన్నారు. స్పీకర్ అంటే తమకు అపారమైన గౌరవం ఉందన్నారు. కేసీఆర్‌కు ఛాంబర్ లేకుండా చేసినా తాము భరించామని.. పీఏసీ చైర్మన్ మాకు వచ్చేదైనా వారే గుంజుకున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ స్ట్రెచర్‌పై ఉన్నారని, మార్చురీకి వెళ్తారని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా ఎదుటివారి చావు కోరుకోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. గడ్డం ప్రసాద్ గౌరవప్రదమైన పోస్టులో ఉన్నారన్నారు. ఆయనను వ్యక్తిగా చూశామని, ఆయన కులం, మతం చూడలేదన్నారు. తాము సభకు రావొద్దని అనుకుంటున్నారా?.. చెబితే తాము ఆలోచిస్తామన్నారు. ఆ తర్వాత మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడారు. సభలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారని, సభలో అందరూ సమానమే అందరికీ సమాన హక్కులు ఉంటాయన్నారు. తాము స్పీకర్‌ని అమానించలేదన్నారు. నిన్న రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను డైవర్ట్ చెయ్యడానికి ఇవన్నీ మాట్లాడుతున్నారన్నారు. రైతులకి ఇచ్చిన హామీలు ఏమి అమలు చేశారు.. హామీలు అమలు చేయడం లేదని ప్రశ్నించినందుకు మా గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లోనూ మమ్ములను మాట్లాడకుండా చేసే కుట్ర చేస్తున్నారన్నారు. ఒక్కరూ కాదు 20 మంది ఎమ్మెల్యేలు మంది ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై..

# బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

- కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం
- వారు బయటకుపోతేతప్పిదే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు
- రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ

**హైదరాబాద్,మార్చి13(నిఘా న్యూస్):** పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

## 400ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్,మార్చి14(నిఘా న్యూస్):** గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు.

రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పిల్లలను టార్గెట్ కిలేడీ

- మత్తు మందు ఇచ్చి మృగాళ్లకు అప్పజెప్పుతున్న వైనం
- పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి..

**వరంగల్,మార్చి14(నిఘా న్యూస్):** వరంగల్‌లో ఓ కిలేడీ అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్‌కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది.ద

ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## 15 నుంచి ఒంటిపూట బడులు

**హైదరాబాద్,మార్చి13(నిఘా న్యూస్):** తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

## జూబ్లీహిల్స్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు

### ఫుట్‌పాత్‌పైకి ఎక్కిన కారు.. డ్రైవర్‌కు గాయాలు

**హైదరాబాద్,మార్చి14(నిఘా న్యూస్):** మద్యంమత్తులో ఇటీవల జూబ్లీహిల్స్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గడిచిన నెలరోజుల వ్యవధిలో పలువురు రోడ్డు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. బడాబాబులు, వాళ్ల పిల్లలే అధికంగా రోడ్డు ప్రమాదాల బారీన పడుతున్నారు. అతిగా మద్యం తాగి కారు డ్రైవింగ్ చేయడం.. ఆ తర్వాత ప్రమాదాలు చేయడం ఇటీవల బాగా కామన్ అయిపోయింది. తాజాగా శుక్రవారం మరో కారు జూబ్లీహిల్స్‌లో బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ వన్‌లో ఉన్న సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు ఉన్న ఫుట్ పాత్ పైకి కారు దూసుకెళ్లింది. అతివేగంతో, అజాగ్రత్తతో బాలకృష్ణ ఇంటి ముందున్న ఫెన్సింగ్‌ను కారు ఢీకొట్టింది. డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. మాదాపూర్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 45 మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపునకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతివేగంతో దూసుకొచ్చిన కారును చూసి స్థానికులు పరుగులు తీశారు. ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు..కారు ముందు భాగం బాగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు ఈ విషయం తెలియడంతో సంఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## రేవంత్ రెడ్డిది దుష్టపాలన

- ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా
- సబితా ఇంద్రారెడ్డి విమర్శలు

**రంగారెడ్డి,మార్చి14(నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్టపాలన కొనసాగిస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.దఅసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించ కుండా చేయడానికి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ చేయడం దారుణమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడ్జెట్ సెషన్ పూర్తయ్యేదాకా సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎక్కడ తప్పు మాట్లాడారో చెప్పకుండా జగదీశ్ రెడ్డిని ఎలా సస్పెండ్ చేస్తారని ఆమె ప్రశ్నించారు.ఎక్కడ కూడా స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె మండిపడ్డారు. సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఇచ్చినా హామీలను నెరవేర్చమంటే సస్పెండ్ చేసుడేందని ఆమె అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందన్నారు. సభను సజావుగా నడపలేక సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాంప్రదాయాలకు తెరలేపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆమె అన్నారు.కాంగ్రెస్ పాలన ఎమ్జర్జ÷న్సీని తలపిస్తోందన్నారు.తప్పుడు నిర్ణయాలతో ప్రజల చులకన అవుతున్నారన్న సంగతి మర్చిపోతున్నారని ఆమె పేర్కొన్నారు.ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగింది అన్నారు. రైతుల సమస్యలను సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు.సమస్యలు ఉన్నాయని ప్రస్తావిస్తే ఏకపక్షంగా సస్పెండ్ చేయడం ఏమిటని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

## దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా

- జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**కామారెడ్డి,మార్చి14(నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ అల్లరి చేయడం ద్వారా సమస్యలను డైవర్ట్ చేయాలని చూస్తోందని, తమ తప్పుల కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను అవమానించిన జగదీశ్ రెడ్డి నీతి వాక్యాలు పలుకుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా బిఆర్ఎస్ కూడి సిగ్గు లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేయడం సరైనదేనని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ.. బిఆర్ఎస్ నేతలు నిరసనలు చేయడం మరింత దుర్మార్గమని అన్నారు.గతంలో బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బిఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు.కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. వీరి యాగీని ప్రజలు చూస్తున్నారని, వీరికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని షబ్బీర్ అన్నారు.



## నేటి నుంచి మెడికల్ రిప్స్ ఆందోళన

### బ్లాక్ మార్కెట్, ఆన్ ఆన్ లైన్‌లో మందుల అమ్మ కాలను ఆపాలి

**విశాఖపట్నం, మార్చి 14 (నిఘాన్యూస్):** ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు శనివారం నుంచి రెండు రోజులు జరిగే సందర్భంగా విశాఖ జగదాంబ సిఐటియు ఆఫీసులో రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి రవికుమార్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో ఐదు శాతం ఆరోగ్యం కోసం ఖర్చు చేయాలని బ్లాక్ మార్కెట్ లో మందుల మ్మకాలు ఆపాలని డిమాండ్ చేశారు. అలాగే ఆన్ లైన్ లో మెడిసిన్ అమ్మకాలు ఆపాలని డిమాండ్ చేశారు.

## జిల్లా కోర్టులో ఘనంగా హెూలీ వేడుకలు



**కరీంనగర్, మార్చి 14 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమను బార్ అసోసియేషన్ న్యాయవాదులు కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు హెూలీ రంగులు చల్లుకుంటూ డీజే పాటలతో పలువురు న్యాయవాదులు డాన్స్ లతో ఉల్లాసంగా, ఉత్సాహంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు టి రఘువీర్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులుడి మల్లయ్య, పెంచాల ప్రభాకర్రావు, కొరివి వేణు గోపాల్, బి రఘునందన్ రావు, సజన్ కుమార్, లింగంపెల్లి నాగరాజ్, హర్షవర్ధన్ రెడ్డి, గంజి స్వరాజ్ బాబు, ఆరెల్లి రాములు, కొత్త ప్రకాశ్, ప్రదీప్ కుమార్ రాజ్, డి.రాజశేఖర్రావు, కిరణకుమార్, గుజ్జ సతీష్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వర్సెస్ మీడియా క్రికెట్ టోర్నమెంట్



**మేడ్చల్, మార్చి 14(నిఘా న్యూస్):** మేడ్చల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ వర్సెస్ మీడియా ఆటోలో భాగంగా టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ వారి టీం 69 ఫ్రెండ్స్ చేయగా, జర్నలిస్టుల టీం 67 రెండులు చేసి రన్నర్ గా నిలిచారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఏసిపి శ్రీనివాస్ రెడ్డి గెలుపొందిన టీం లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఎస్సైలు మన్మద్, అశోక్, పోలీస్ సిబ్బంది, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు హరినాథ్, మహేష్, సభ్యులు భారి, మురళి, మల్లారెడ్డి, లక్ష్మణ్, భాస్కర్, ప్రభాకర్, మహేష్, నందు, నవీన్, రాజశేఖర్, శరత్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ ఆహారం, ఔషధాలపై...

# నియంత్రణ కోల్పోయిన ప్రభుత్వం

- అటకెక్కిన కల్తీ నిరోధక శాఖ
- నిస్సంకోచంగా కల్తీ స్వైర విహారం
- ఒక్కడికైనా జైలు శిక్ష పడిన దాఖలాలు లేవు
- డా.విజయ్ కుమార్ జాతీయ పురస్కార గ్రహీత, కన్స్యూమర్స్ సోషల్ ఆక్టివిస్ట్

**హైదరాబాద్, మార్చి 14 (నిఘా న్యూస్):** ప్రపంచ వినియోగదారుల దినోత్సవం. వినియోగదారుల రక్షణ చట్టం 1986 లో చేయబడి 1996, 2022 లో సవరణ చేయబడి మార్చ్ 15న ప్రపంచ వినియోగదారుల దినోత్సవంగా జరపబడుతుంది. ఈ చట్టంతో వినియోగదారులకు కొన్ని హక్కులు సంక్రమించాయి. వాటి ఉల్లంఘనలు జరిగినచో వినియోగదారుల ఫోరంలు ఏర్పాటు చేసి న్యాయం పొందేలా జిల్లా,రాష్ట్ర జాతీయ స్థాయిలో సదర్ ఫోరం ల ఏర్పాటు జరిగింది.వినియోగదారుల కష్ట నష్టాల,ఉత్పత్తిదారుల విక్రయదారులు మోసాలను ఎదుర్కొనే చైతన్యం కలిగించే అంశంను విస్తృతంగా ప్రచారం అవగాహన ఉండాలి అందుకు వినియోగదారుల రక్షణ, సంక్షేమ సంఘాల స్వయం సేవ, స్వచ్ఛంద సంస్థల సేవలను కూడా వినియోగదారుల కోసం ఉపయోగం లోకి వచ్చాయి. వినియోగదారుడే రారాజు అనే విధంగా కొన్నాళ్ళు ప్రయాణం సాగిన వినియోగదారుల వ్యవహారాలు ఉత్పత్తిదారుల విక్రయదారులు చేసే మోసాలను తప్పుడు ప్రకటనల రూపంలో అమ్మకాలన్న్ డి తప్పించుకొనే స్థాయికి ఎదిగి చైతన్య వంతమైన వినియోగదారుడుగా ఎదిగారు.కాగా తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటు కాగానే వినియోగదారుల వ్యవహారాలు చూసే వ్యవస్థనే మూలకు పడేశారు. శాఖా పరంగా కేవలం జాతీయ,అంతర్జాతీయ వినియోగదారుల దినోశ్చవాలను ఒక్క రోజుతో నామ మాత్రంగా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసి తూ తూ మంత్రంగా చేస్తున్న సందర్భం ప్రజారోగ్యం కోసం ఎంతో చేస్తున్నాం అంటున్న పాలక ప్రభుత్వాలు ఆహార ఔషధ కల్తీని నివారించడంలో ఘోరంగా విఫలమైంది.కల్తీ దారులకు యావజ్జీవ కారాగార శిక్షతో జీవితాంతం చిప్పకూడు తినే అవకాశం ఉన్నా, యే ఒక్కడికి అలా శిక్ష పడిన దాఖలాలు లేవు.పైగా అలాంటి కల్తీ రాయుళ్లను పాలకులు ప్రభుత్వాలే రక్షిస్తున్నట్లు అనేక రుజువులు. పరిశు భ్రమైన పరిసరాలనుపొందే హక్కు, విద్యా కేంద్రం లో ఉన్నంత సేపు విద్యార్థుల రక్షణ ఆయా కేంద్రాలదే కానీ ఎంత మంది విద్యార్థులు సదర్ విద్యా కేంద్రాల నిర్లక్ష్య నిర్లిప్త వల్ల బలి అయిన సందర్భం నేడు వారికున్న హక్కులను పొందలేని పరిస్తితి.యెక్కడ చూసినా యిందులేదు అందుకలదు ఎందెందు వెతికినా అందందే కలదు కల్తీ. సర్వమయమైన కల్తీ నీ అరికట్టడంలో ప్రభుత్వం పాలకులు సంభందిత శాఖాధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని తమ బాధ్యతలను పూర్తిగా విస్మరించారు అన్నది నగ్న సత్యం. ఇప్పటికైనా తెలంగాణ స్వరాష్ట్రం ప్రస్తుత కాలంలో వినియోగ దారుల వ్యవహారాలు చూసే వ్యవస్థనే మళ్ళీ జవసత్వాలు తొడిగి విసిఓలను బలోపేతం చేయాలి. నాణ్యమైన ఆహారం, సరుకులను సేవలను పొందే విధంగా చర్యలు తీసుకోవాలని తునికల కొలతల శాఖ,పౌర సరఫరాల శాఖ ఆహార ఔషధ నియంత్రణ శాఖలను మేలుకోల్పితే వినియోగదారులకు న్యాయం



జరిగే అవకాశం ఉంటుంది. కేవలం కార్యా లయంలో ఒక్క రోజుకే పరిమితం చేసే కార్యక్ర మాలు సత్ఫలితాలు ఎలా యిస్తాయే ఆ యా శాఖాధిపతులకే తెలియాలి.

## సొంత నిధులతో కాశిరెడ్డి నాయన అన్నదాన సత్రాల నిర్మాణం

- జ్యోతి క్షేత్రంలో కూల్చివేతలపై మంత్రి నారా లోకేష్ స్పందన
- అటవీ అధికారులు కూల్చిన చోటే నేటి నుంచి పనులు మొదలు
- అసెంబ్లీ వేదికగా రహదారులు నిర్మించి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని మంత్రుల హామీ ఱ



**నంద్యాల, మార్చి 14 (నిఘా న్యూస్):** అటవీ అధికారుల అతి ఉత్సాహం కారణంగా అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన సత్రాలను కూల్చివేయడం అసెంబ్లీలో చర్చనీయాంశంగా మారింది. కడప జిల్లా జ్యోతి క్షేత్రంలోని అవధూత కాశిరెడ్డి నాయన ఆశ్రమం, అన్నదాన సత్రం, అనాథల కోసం దాతలు నిర్మించిన షెడ్లు అటవీ అధికారులు కూల్చి వేయడంపై మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించారు. కాశీనాయన భక్తులకు ప్రభుత్వం నుంచి క్షమాపణ కోరుతూ, తప్పు చేసిన అటవీ అధికారులపై చర్యలు తీసుకుంటాం, నా సొంత నిధులతో కూల్చివేసిన కాశీనాయన ఆశ్రమంలోని షెడ్లు అక్కడే పునర్మిస్తా అని మంత్రి నారా లోకేష్ హామీ ఇవ్వడం, గురువారం నుంచే పనులు మొదలు కావడం పట్ల కాశీనాయన భక్తులతో పాటు యావత్ హిందూ సమాజం గర్వించి, సంతోషం వ్యక్తం చేసింది. రాష్ట్ర దేవాధాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ జ్యోతి క్షేత్రంను దేవాధాయ శాఖ పరిధిలోకి తీసుకొని అభివృద్ధి చేస్తాం, రోడ్డు రవాణా శాఖ మంత్రితో మాట్లాడి జ్యోతి క్షేత్రనికి ఆర్ టీ సి బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తాం అన్నారు. అటవీశాఖ అధికారులకు భాధితుడు కాబట్టి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీ వేదికగా తన ఆవేదన వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలోని నల్లమల అభయా రణ్యం నిషిద్ధ అటవీ ప్రాంతంలో శ్రీశైలం, రుద్రకోటేశ్వర, ఓంకారం, మహానంది, నాగలూటి వీరభద్రాలయం, బైర్లూటి రేంజ్ పరిధిలో తిరుమల దేవుడు, గుండ్ల బ్రంహేశ్వర తదితర అతి పురాతన, చారిత్రక పుణ్య క్షేత్రాలు వెలిచాయని, లక్షల మంది భక్తులు కర్ణాటక, మహా రాష్ట్ర, రాయలసీమ జిల్లాల నుంచి శ్రీశైలంకు వందల కిలోమీటర్ల దూరం కాలినడకన నల్లమల అరణ్యం ద్వారానే మహా శివరాత్రి, ఉగాది, కార్తీక పౌర్ణమికి శ్రీశైలం వస్తున్నారని, కాలినడకన వచ్చే వేలాది భక్తులకు దాతలు మంచి నీరు, ఉచిత అన్నదానం ఏర్పాటుకు అటవీ అధికారులు అడ్డంకులు కల్పించడం వల్ల తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రభుత్వం జోక్యం చేసుకొని న్యాయం చేయాలని, ప్రతి సారి ఓంకారంలోని కాశిరెడ్డి నాయన నిత్య అన్నదానం తొలగిస్తామని అటవీ అధికారులు జేసీబిలతో వెళ్లడం, భక్తులు అడ్డుకోవడం, గొడవలు జరగకుండా తాను అడ్డుకోవడం పరిపాటిగా మారిందని అసెంబ్లీలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అటవీ అధికారులపై ఘాటుగా ఫిర్యాదు చేశారు. నూతనంగా ఏర్పడ్డ నంద్యాల జిల్లా కేంద్రానికి ప్రతి సోమవారం ఫిర్యాదుల కేంద్రాలు జిల్లా కలెక్టరేట్, జిల్లా ఎస్. పి కార్యాలయాలలో జిల్లా నలుమూలల నుంచి వచ్చే ఫిర్యాదు దారులకు మధ్యాహ్నం కాశీనాయనా ఆశ్రమం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం కలెక్టర్, ఎస్పీ ల సలహా మేరకు నేటికీ కొనసాగుతోంది.

## ప్రపంచ గతిని మార్చిన కారల్ మార్క్స్

### సిపిఐ కార్యాలయంలో ఘన నివాళి




**ఖమ్మం, మార్చి 14(నిఘా న్యూస్):** ప్రపంచ గతిని మార్చిన మార్క్సిస్టు మేధావి కారల్ మార్క్స్ అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రపంచంలోని సర్వ సమస్యలకు పరిష్కారం చూపగలిగిన ఏకైక సిద్ధాంతం మార్క్సిజం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. కారల్ మార్క్స్ 142వ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ మార్క్స్ గతించి 141 సంవత్సరాలు గడిచినప్పటికీ తన సిద్ధాంతంతో కోట్లాది మంది ప్రపంచ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన సిద్ధాంతం అజరామరమని అమలుకు నోచుకున్న చోట భూతల స్వర్గాన్ని సృష్టించిందని ఆయన తెలిపారు.యావత్ ప్రపంచం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయినప్పుడు మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నిత్యం అవహేళన చేసే బూర్జువా శక్తులు సైతం కారల్ మార్క్స్ ప్రతిపాదిత మార్గాలను అధ్యయనం చేసి ఓ పరిష్కార మార్గం కోసం అన్వేషించాయన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం కారల్ మార్క్స్ నిరంతరం తపించాడన్నారు. శ్రమకు తగిన ఫలితం దక్కాలని ఉత్పత్తి శక్తులే ఫలితాలను అనుభవించాలని ఆయన సూచించారన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, మత ఉన్మాదం దేశ భవిష్యత్తుకు గొడ్డలి పెట్టుగా మారనున్నాయని హేమంతరావు తెలిపారు.

ప్రజా చైతన్యంతో మార్క్సిజం మార్గంలో పయనించడమే ప్రస్తుత దేశ సమస్యలకు పరిష్కారమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, రావి శివరామకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, మందా వెంకటేశ్వర్లు, పోటు పూర్ణచందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టుచప్పుడు కాకుండా చెరువులో మట్టి తవ్వకాలు

### అధికారుల కనుసన్న ల్లోనే అంటూ జోరుగా ప్రచారం





**ధర్మపురి, మార్చి 14 (నిఘా న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలోని సీతాల చెరువులో మట్టి తవ్వకాలు అక్రమంగా జరుపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా యదేచ్చగా మట్టిని తవ్వుతూ సొమ్ము చేసుకుంటున్న యజమానులు. పంట పొలాల్లో రైతులకు ఎంతగానో ఉపయోగపడే మట్టిని తరలించడానికి ఒక్కవైపు అనేక ఆంక్షలు విధించే అధికారులు ఏలాంటి వారిపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు విఫలం అవుతున్నారని బాహ్యంగానే గుసగుసలాడుకుంటున్నారు. ఉన్నత అధికారుల కార్యాలయం నుండే వాహనాలు వెళ్ళినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెూలీ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయలకు సెలవు దినం కావడంతో అధికారులు విధుల్లో లేరని విషయం తెలుసుకున్న మట్టి మాఫియా అక్రమంగా చెరువు నుంచి మట్టిని తరలించుకునేందుకు ప్రాణాలికలు రూపొందించి మట్టిని తరలిస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి మట్టి తవ్వకాలు జరిపిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించిన అధికారులు ప్రజా ప్రతినిధి పట్టించుకోరా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



**వలిగొండ, మార్చి 14(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను, అక్రమ ఇసుక డంపును శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన ఎర్ర రామంజి తండ్రి బుచ్చయ్య, ఎర్ర శ్రీశైలం తండ్రి బుచ్చయ్యలకు చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు దాదాపు 35 టన్నుల ఇసుక డంపును పోలీసులు సీజ్ చేశారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.

## ఈసీఐఎల్ క్రాస్ రోడ్‌లో..

# ఉప్పల్ ఎమ్మెల్యే నిరసన ధర్నా





**హైదరాబాద్, మార్చి 14 (నిఘా న్యూస్):** బడ్జెట్ సమావేశాల సెషన్ నుంచి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. దానిలో భాగంగా శుక్రవారం ఈసీఐఎల్ చౌరస్తా వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి ధర్నా నిర్వహించారు. పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంలోని అసత్యాలు, అర్ధసత్యాలను ఎత్తిచూపుతున్న జగదీష్ రెడ్డిని ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, మహిపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, బద్రుద్దీన్, సర్వ బాబు యాదవ్, మనెమ్మ,భాస్కర్, అన్య బాల కృష్ణ, పల్లె నర్సింగ్ రావు, పిట్టల నరేష్, గుడి మధు సుదన్ రెడ్డి, జెల్లీ మోహన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి డబ్బులు ఇవ్వలేదని యువకుడి ఆత్మహత్య



**కొలిమిగుండ్ల, మార్చి 14 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని బెలుము గ్రామానికి చెందిన మెట్ట చిన్న రామయ్య అనే వ్యక్తి తాగుడుకు బానిసై మద్యం సేవించడానికి తన భార్య శోభను 500 రూపాయలు డబ్బులు అడిగాడు. శుక్రవారం తన భార్య శోభ డబ్బులు ఇవ్వకపోవడంతో చిన్న రామయ్య గొడవపడి ఫినాయిల్ తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు. మృతుని భార్య శోభ ఫిర్యాదు మేరకు సిఐ రమేష్ బాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com